# రేషనలైజేషన్ ప్రక్రియను పకడ్బంధిగా.. పూర్తి చేయండి

**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల,నవంబరు 6,ప్రభాతవార్త ప్రతినిధి:**

జిల్లాలో పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియను పకడ్బంధిగా పూర్తి చేయాలని ఈఆర్ఓ, ఎఈఆర్ఓలకు జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ జి,రాజకుమారి గణియా ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడిఓ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన సమావేశంలో ఆమె ఈఆర్ఓలు, రాజకీయ పార్టీ ప్రతినిధులతో రేషనలైజేషన్ ప్రక్రియపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతు పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రక్రియలో ప్రతిపాధించిన కేంద్రాలను స్వయంగా పరిశీలించి నిభంధనల ప్రకారంధృవీకరించి ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశజంచారు. ప్రతిపాదనలను రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో పున:పరిశీలన అనంతరం ఎన్నికల కమీషన్‌కు నివేదిక పంపిస్తామన్నారు. ఇందుకు సభంధించి ప్రతి ఈఆర్ఓ,ఎఈఆర్ఓ తమ పరిధిలోని పోలింగ్ కేద్రాలను పత్ర్యక్షంగా సంధర్శించి సంభంధజత స్కెచ్‌లు సమర్పించాలని ఆదేశించారు. జిల్లాలో నదులు, గుట్టలు దాటలేని లేదా రెండు కిలోమాటర్లకు మించి ప్రయాణించాల్సిన ఓటర్ల కోసం కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రసుత్తం జిల్లాలో మొత్తం 1629 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వాటిలో ఐదు కేంద్రాల పేర్లను (శ్రీశైలం-4, బనగానపల్లె 1) మార్చడం జరిగిందన్నారు. అలాగే 36 పోలింగ్ కేంద్రాల మార్పుకు ప్రతిపాదనలు అందాయని వీటిలో ఆళ్ళగడ్డ-16, శ్రీశైలం-6,నంద్యాల -13చ బనగానపల్లె-1, డోన్-7కేం ద్రాలు ఉన్నాయని వివరించారు.



ఇక నూతనంగా 113 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతి పాదనలు అందాయన్నారు. వీటిలో అళ్ళగడ్డ-13, శ్రీశైలం-8, నంద్యాల -48, బనగానపల్లె -29, డడోన్-5, నందికొట్కూరు -10, కేంద్రాలు ఉన్నాయని తెలలిపారు. కొత్త కేంద్రాలు ఏర్పాటు అయ్యాక జిల్లా మొత్తం 1742 పోలింగ్ కేంద్రాలు రానున్నాయని కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రామునాయక్, ఆర్డీఓలు విశ్వనాథ్, నరసింహులు, శివనాగజ్యోతి, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.,

## సైబర్ నేరాల పట్ల.. అప్రమత్తంగా ఉండాలి

**గోనెగండ్ల, నవంబరు, 6, ప్రభాతవార్త**

ఇటీవల పట్టణ,గ్రామీణ ప్రాంతాలలో సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయి కావున సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమి గ్గనూరు డీఎస్పీ భార్గవి కోరారు. గురువారం గోనెగండ్లలోని పోలీస్‌స్టేషన్‌లో వార్సిక తనిఖీ నిర్వహించారు. అందులో భాగంగా రికార్డులను పరిశీలించారు. గ్రామాలలో నేరాలు తగ్గుముఖం పట్టాయా లేదా అని స్థానిక సీఐ విజయభాస్కర్‌ను అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఏప గ్రామాలు ఎలా ఉన్నాయని ఆరా తీశారు. అనంతరం పోలీస్ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ భార్గవి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే స్కూల్, కళాశాల పిల్లలకు అధికలోడ్‌తో ఉన్న ఆటోలలో ప్రయాణం చేయరాదన్నారు. పిల్లల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. మద్యం తాగి వాహనాలు నపడరాదని కోరారు. మైనర్ పిల్లలకు వాహనాలు నపడ మని ఇవ్వరాదని దాని ద్వార ప్రమాదాలు జరిగితే కుటుంబాలు వీదినపడాల్సి వస్తుందని ఇందుకు పిల్లల తల్లిదండ్రులదే బాధ్యత అని వారిని పై కూడా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ద(టీజ్)..భరత్..!

- అధినేత, యువనేత చూపిన బాటలో...!
- సాయంలో ఆయనకు ఆయనే సాటి.. ఉండదు పోటీ..!
- పార్టీ శ్రేణులకు అండగా..!
- అభివృద్ధి పనులతో ప్రగతి జ్యోతులను వెలిగించారు..!
- ఆత్మస్థైర్యం దెబ్బతీసేందుకు రాజకీయ కుట్ర..! మంత్రి టిజి. భరత్



ముఖంపై చెరగని చిరునవ్వు..! చెప్పే మాటలో స్పష్టత..! చేసే పనుల్లో నిజాయతీ..! రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గురించి మూడే మూడు వాక్యాల్లో చెప్పమని ఎవరైనా అడిగితే.. ఇలా చెప్పొచ్చు..!



**సమస్యల పరిష్కారం కోసం వచ్చేవారు ఎవరైనా సరే.. ఆయన ఆప్యాయంగా పలకరిస్తారు. సావధానంగా విని భరోసా ఇస్తారు. మాట ఇస్తే చేసే తత్వం ఆయనది. దశాబ్దాల అనుభవం ఉన్న కీలక నాయకులు కొలువైన కర్నూలు జిల్లాలో రాజకీయం నిత్యం వైకుంఠపాళి మాదిరిగానే ఉంటుంది. ఆడటం, నిలవటం, నిచ్చెనలు ఎక్కడం, పాములను తప్పించుకోవడం తొలిసారి ఎమ్మెల్యేకి అంత సులువు కాదు. ఎన్నికల బరిలో దిగడంతోనే ఆయనకు సవాళ్లు ఎదురయ్యాయి. నిలిచి.. గెలిచారు. ఆట కొనసాగిస్తూనే ఉన్నారు. సమస్యలను ఒక్కొక్కటిగా దాటుకుంటూ నియోజకవర్గాన్ని అభివృద్ధి నిచ్చెనలను ఎక్కిస్తున్నారు. రాజకీయ చతురత, అభివృద్ధిపై దూర దృష్టి, సంక్షేమం అమలులో మానవీయత కనబరుస్తున్నారు.**

### అధినేత, యువనేత చూపిన బాటలో...!

శాసనసభ ఎన్నికల బరిలో ఆయన కేవలం కొన్ని నెలల ముందు అడుగుపెట్టారు. 40 ఏళ్ల అనుభవంతో పండిపోయిన పొలిటికల్ స్ట్రాటజిస్టులు నివ్వెరపోయేలా గెలుపు బావుటా ఎగరేశారు. గెలిచిన తరువాత ఏడాదిలోనే కర్నూలు జిల్లాలో అభివృద్ధికి బాటలు వేస్తు న్నారు. మొత్తంగా.... ద(టిజ్). భరత్ .. ఘనాపాటి అనిపించుకుంటున్నారు. ఖిచీకటితో వెలుగే చెప్పెను నేనున్నా... నీకేం కాదని..ఖి అన్న ట్లుగా అభాగ్యులు, పేదలకు అక్కున చేర్చుకుంటున్నారు. ఖిఅడగాలేగానీ.. అన్నీ ఇచ్చే అన్న య్యనవుతా..ఖి అన్నట్లుగా పార్టీ శ్రేణులను, కార్యకర్తలను కలు పుకుంటూ ముందుకెళ్త న్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువనేత, మంత్రి నారా లోకేశ్ ఆదేశాలతో ఎప్పటికప్పుడు కర్నూలు జిల్లా సమస్యలను పరిష్కరిస్తు న్నారు. సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొం టున్నారు. పరిష్కారాలు అన్వేషిస్తూ.. ముందుకు అడుగేస్తున్నారు. వచ్చిన ఏడాది కాలంలోనే కర్నూలు జిల్లాలో రూ. కోట్ల విలువైన అభివృద్ధి పనులతో ప్రగతి జ్యోతులను వెలిగించారు. కర్నూలు జిల్లా ఎమ్మెల్యేగా ఎన్నికన తొలి ఏడాదిలోనే మంత్రిగా స్థానం దక్కించుకొని చెరగని ముద్ర వేసుకున్నారు. అభివృద్ధి విషయంలో తనదైన బ్రాండ్ ఉంటుందని నిరూపించుకున్నారు. ద(టీజ్) భరత్ అని అందరూ మెచ్చుకు నేలా తనను తాను నిరూపించుకుంటున్నారు.

### సాయంలో ఆయనకు ఆయనే సాటి.. ఉండదు పోటీ..!

నమ్మి వచ్చిన నాయకులు, పార్టీ కార్యకర్తలను తన సొంత కుటుంబ సభ్యులుగా భావించి, అండగా నిలుస్తారు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, వారికి ఏకష్టమొచ్చినా స్పందిస్తారు. చేయూతనిస్తారు. జిల్లా ప్రజలకే కాకుండా నియోజకవర్గాల నుంచి వచ్చిన ప్రజలకు అలాగే చూసుకుంటారు. ఇంతేనా..? ఏ ప్రాంతంలో ప్రజలకు కష్టం వచ్చినా మానవీయంగా వ్యవహరిస్తారు. కర్నూలు జిల్లా బస్సు ప్రమాదంలో మృతుల బాధిత కుటుంబాలకు ఆయన చేసిన సేవలు అమూల్యం. వరద బాధితులకు అక్కడి ప్రజల కష్టాలు, కన్నీళ్లు చూసి ఆయన చలించిపోయారు. పార్టీ శ్రేణులతో కలసి ముందుకు కదిలారు. బాధితుల సహాయార్ధం ప్రత్యేక వాహనాల్లో కూరగాయలు, తినుబండారాలు, ఇతర సామగ్రి పంపారు. అదేవిధంగా రూ. లక్షల ఆర్థిక సాయం అందించి, తన మంచి మనసును చాటుకున్నారు.

### పార్టీ శ్రేణులకు..!

నమ్మి వచ్చిన నాయకులు, పార్టీ కార్యకర్తలను ఆయన సొంత మనుషుల్లా చూసుకుంటారు. కష్టాల్లో ఉన్నారని తెలిస్తే దరిచేర్చుకుంటారు.. అని పార్టీ నాయకులు అంటున్నారు. కార్యకర్తలు, పార్టీ శ్రేణులు సైతం ఖిఅన్నాఖి అని సాయం కోరితే.. ఏం కావాలో చెప్పు? అని అడిగి, సమస్యను పరిష్కరిస్తారు. నమ్మి ఓటేసిన ప్రజలు, నమ్మి తన వెంట నడిచిన శ్రేణులకు ప్రజాప్రతి నిధిగా, మంత్రిగా, నాయకుడిగా, శ్రేయోభిలాషిగా అండగా ఉంటున్నారు. నేనున్నాను.. అని అక్కున చేర్చు కుంటున్నారు. కర్నూలు జిల్లాలో ప్రగతి పసిడి కాంతులు నింపుతున్నారు.

ఆత్మస్థైర్యం దెబ్బతీసేందుకు రాజకీయ కుట్ర..! నిబద్ధత, క్రమశిక్షణ కలిగిన పార్టీ తెలుగుదేశం పార్టీలో ప్రజామోదం కలిగిన నాయకులకే టికె ట్లు ఇస్తారని, టికెట్లను అమ్ముకొనే సంస్కృతి లేద ని, బురద చల్లే ప్రయత్నం మానుకోవాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య, ఆహారశుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. మరో ఏడాది వరకు నగరపాలక సంస్థ ఎన్నికల్లేనందున అభ్యర్థుల ఎంపిక సమస్యే లేదని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీని ఎదుర్కొనే ధైర్యం లేక టీడీపీ కార్యకర్తల ఆత్మస్థైర్యం దెబ్బతీసేందుకు రాజకీయ కుట్రలో భాగంగానే కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. టీడీపీకి, టీజీ కుటుంబానికి డబ్బులకు టికెట్లు అమ్ముకునే సంస్కృతి లేదని అన్నారు.

**కర్నూలు ప్రభాతవార్త ప్రతినిధి :**



# యార్డులో.. దుర్వాసన..!

- : క్లీనింగ్ బిల్లులు స్వాహా
- : నెల రోజులుగా క్లీనింగ్ చేయకుండా వదిలేసిన ఉల్లి ..
- : అధికారులు, కాంట్రాక్టర్ల వైఫల్యం ..
- : మార్కెట్ మొత్తం చెత్తా, చెదారం, దుర్వాసన

**కర్నూలు, అర్బన్ నవంబర్ 6 ప్రభాతవార్త :**

కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డులో ఉల్లిగడ్డల అధిక రాబడితో సెప్టెంబరు నెలలో ప్రభుత్వం మద్దతు ధరపై కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. సెప్టెంబర్ 20వ తారీకు అప్పుడు ఉన్న జాయింట్ కలెక్టర్ బి నవ్య ఒక ప్రకటనలో హెక్టారు కు రైతుల ఖాతాల్లో రూ. 50,000 వేస్తామని ప్రభుత్వం ప్రకటించిన విషయం విదితమే, వర్షాలకు నాని, పాడైపోయిన ఉల్లిని డంపింగ్ యార్డుకు తరలించడంలో అధికారులు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోలేదని రైతులు ఆక్షేపిస్తున్నారు. అగ్రికల్చర్ మార్కెట్ ఏ.డి.ఎం. ఆఫీసు ఎదురుగా ఉన్న గోదాముల దగ్గర పార బోసిన ఉల్లిగడ్డలు నెల రోజులకు పైగా అలాగే ఉండిపోవడంతో తీవ్ర దుర్వాసన వ్యాప్తి చెంది, ఆ ప్రాంతమంతా అసహనకర వాతావరణం నెలకొంది. అటువైపుగా వెళ్లాలంటే సాధ్యం కాని పరిస్థితి ఏర్పడిందని రైతులు వాపోయారు. ఆశ్చర్యకరమైన అంశం ఏమిటంటే, ఈ కుళ్ళిన ఉల్లిగడ్డల గుట్ట ఏడీఎం ఆఫీస్ గేటు ఎదురుగానే ఉండటం. అధికారుల కంటపడకపోవడం, వారు క్లీనింగ్ చేయించకపోవడం విమర్శలకు దారితీస్తుంది. ప్రతిరోజూ వందలాది మంది రైతులు, కార్మికులు మార్కెట్ కు వచ్చి వస్తుండటంతో వారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. రైతుల వాదన “వేల రూపాయలతో నెలనెలా క్లీనింగ్ బిల్లులు చెల్లిస్తున్న కాంట్రాక్టర్లు సరిగా క్లీనింగ్ చేస్తున్నారా లేదా అని అధికారులు సిబ్బంది చూడకపోవడం దారుణమైన అంశమని ప్రజలు అంటున్నారు. మార్కెట్లో ఏ గోడలకు చూసినా కుప్పలు తేప్పలుగా చెత్త పేరకపోవడం ఆశ్చర్యానికి దారి తీస్తుంది. ఈ కుళ్ళిన ఉల్లి, చెత్త ఎవరికి కంటపడడం లేదా?” అని ప్రశ్నిస్తున్నారు. అధికారులు వెంటనే యార్డ్‌ను పరిశుభ్రం చేయాలని, దుర్వాసన నివారణ కోసం చర్యలు చేపట్టాలని కోరుతున్నారు



## టీజీవి కళాక్షేత్రానికి తెలుగుబుక్ అఫ్ రికార్డ్స్‌లో చోటు.. అభినందనీయం

**– రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్**

**కర్నూలు విద్య, నవంబరు 6, ప్రభాతవార్తః**

కళలను, కళాకారులను ప్రొత్సహిస్తు నిత్యం సాంస్కృతిక కార్యక్రమాలతో అల్లరిల్లుతున్న టీజివి కళాక్షేత్రానికి తెలుగుబుక్ అఫ్ రికార్డ్సులో చోటు దక్కడం అభినందనీయమని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. ఒకే సంవత్సరంలో వరుసగా మూడు సార్లు తెలుగుబుక్ అఫ్ రికార్డ్స్‌లో పేరు నమోదుకావడంతో తెలుగు బుక్ అఫ్ రికార్డ్స్ చైర్మన్ డా.చనుబట్ల వెంకటాచారి టీజీవి కళాకేత్ర చైర్మన్ టీజీ వెంకటేష్‌ను గురువారం ఘనంగా సన్మానించారు. ఈసందర్బంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ కళాక్షేత్రం ఏర్పాటుచేసినప్పటి నుంచి సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటుచేసి కవులకు, రచయితలకు, కళాకారులకు ఎంతో ప్రొత్సాహన్నిఅందిస్తుందన్నామన్నారు. తెలుగు



రాష్ట్రాల్లో ఎక్కడా లేనివిధంగా వివిధ రకాల కార్యక్రమాలు ఏర్పాటుచేస్తు ప్రాచీన కళలకు తగ్గిపోతున్నవైభవాన్ని తిరిగి తీసుకువచ్చేందుకు కళాక్షేత్రం కృషిచేస్తుంద న్నారు. మహానటుడు ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా 48 గంటల పాటు నిర్విరామంగా ఎన్టీఆర్ సినిమా పాటల ప్రదర్శనను ఏర్పాటు చేయగా తొలిసారిగా బుక్‌అఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించా న్నారు. 80 మంది కళాకారులతో నాన్ స్టాఫ్‌గా ఏకపాత్రాబినయం పోటీలు నిర్వహించి రెండవసారి రికార్డు సాధించిందని టీజీవి తెలిపారు. తెలుగుబుక్ అఫ్ రికార్డ్స్ చైర్మన్ చనబొట్ల వెంకటాచారి మాట్లాడుతూ తమ సంస్థ 28 దేశాల్లో రిజిష్టర్ అయి ఉందన్నారు. తెలుగులో అరుదైన రికార్డులు సాధించిన ఘనత టీజీవి కళాక్షేత్రానికే దక్కింద న్నారు. కార్యక్రమంలో టీజీవి కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య, కోశాధికారి కే రామస్వామి, ఇల్లూరు లక్ష్మయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## భక్త కనకదాసు జయంతిని రాష్ట్ర పండుగగా.. ప్రభుత్వం నిర్ణయించడం పై హర్షం

**: ఎంపీ బస్తిపాటి నాగరాజు**

**కర్నూలు నవంబర్ 06 ప్రభాతవార్త ప్రతినిధి:**

భక్త కనకదాసు జయంతిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా నిర్వహిస్తుండడం పై ఎంపీ బస్తిపాటి నాగరాజు హర్షం వ్యక్తం చేశారు...జిల్లా టీడీపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి తో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో భక్త కనక దాసు జయంతి పై ఆయన మాట్లాడారు..భక్త కనకదాసు తన కీర్తనలు , రచనలు ద్వారా సమాజంలోని అసమానతలను రూపుమాపేందుకు కృషి చేయడంతో పాటు, సాక్షియాత్తు దైవాన్నే తన వైపు తిప్పుకున్నార న్నారు.. అలాంటి మహనీయుని జయంతిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా నిర్వహించడం



ఆనందకరమన్నారు. అనంతపురం జిల్లా కల్యాణ దుర్గంలో నిర్వహించే రాష్ట్రస్థాయి జయంత్యోత్సవంలో మంత్రి నారా లోకేష్ పాల్గొంటారని తెలిపారు...ఇక కర్నూలు జిల్లా వ్యాప్తంగా కనకదాసు జయంతి ని ఘనంగా నిర్వహించాలని ఎంపీ పిలుపునిచ్చారు...

# ఈ క్రాప్ నమోదు..పక్కాగా జరగాలి

- : మిరప పంట ముడత వ్యాధి నివారణపై రైతులకు అవగాహన కల్పించాలి ..
- : పండించిన పంటలను మార్కెట్ ట్రేడర్లతో లింక్ చేయాలి ..
- : రైతులకు మంచి ఆదాయం వచ్చేలా చూడాలి ..
- : అధికారులు రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి



**కర్నూలు, నవంబర్ 06, ప్రభాతవార్త :**

ఈ క్రాప్ నమోదు లో ఎలాంటి పొరపాట్లు జరగకూడదని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి వ్యవసాయ అధికారులను ఆదేశించారు. గురువారం వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు, రైతు సేవా కేంద్రాల సిబ్బంది, తహసీల్దార్లతో ఎన్యూమరేషన్, మిరప పంట ముడత వ్యాధి నివారణ, ఈ క్రాప్ బుకింగ్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉల్లి పంట విత్తిన తేదీ, పంట పెరుగుదల వివరాలను సర్వే నంబర్ వారీగా, రైతుల వారీగా సేకరించాలని సూచించారు. సెప్టెంబర్ మొదటి వారం నుండి ప్రతి వారం ఎంత మేరకు క్రాప్ బుకింగ్ జరిపారో సర్టిఫై చేసి ఇవ్వాలని ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. ఇటీవల మిరప పంటలో ముడత వ్యాధి వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో రైతులు జాగ్రత్తలు పాటించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పత్తి పంటకు సంబంధించి రైతుల వివరాలను సీఎం యాప్ మరియు “కపాస్ కిసాన్” యాప్‌లలో స్లాట్ బుక్ చేసేందుకు రైతు సేవా కేంద్రాల అధికారులు రైతులకు సహాయం చేయాలని ఆమె ఆదేశించారు. వర్షాలు తగ్గినందున పత్తి పంటను సరిగా ఆరబెట్టుకొని మార్కెట్‌కు తీసుకెళ్లడం ద్వారా మంచి ధరలు పొందవచ్చని రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే శనగలు, కందులు పంటలకు సంబంధించి సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. రైతులు ఒకే పంట కాకుండా రెండు, మూడు రకాల పంటలు సాగు చేయాలని, పాడి పశువులను పెంచుకోవడం ద్వారా అదనపు ఆదాయం పొందాలని కలెక్టర్ సూచించారు. నేచురల్ ఫార్మింగ్ ప్రాముఖ్యతను రైతులకు వివరించాలని రైతు సేవా కేంద్రాల అధికారులను ఆదేశించారు. రైతుల పండించిన పంటల ఉత్పత్తులను మార్కెట్ ట్రేడర్లతో లింక్ చేసి మంచి ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆమె పేర్కొన్నారు. టెలి కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రాజాకృష్ణ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు.. అధికారులు చొరవచూపాలి

**– ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ**

**ఆళ్లగడ్డ, నవంబరు 6, ప్రభాతవార్తః**

గత కొన్నిరోజులుగా ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయి కాబట్టి రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అధికారులు చొరవచూపాలని ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ అన్నారు. గురువారం తమ కార్యాలయంలో ప్రమాదాల నియంత్రణకు సంబంధిత అధికారులతో రోడ్డుసేఫ్టీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను ప్రభుత్వ వారు దృష్టిలోపెట్టుకొని ప్రమాదాలను నియంత్రించడానికి సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్లను పరిశీలించి ఎక్కడే గానీ గుంతలు లేకుండా చూసుకోవాలని మలుపుల వద్ద సంబంధిత బోర్డులు, స్కూల్స్ దగ్గర నిదానంగా వెళ్లుం, తదితర చిహ్నాలను ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కడ ఏ సమస్యలున్నా మా దృష్టికి తేస్తే సమస్యలు పరిస్కరిస్తామన్నారు. ప్రమాదాలు జరగకుండా నియంత్రించడానికి అన్నివిధాల కృషిచేస్తామని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్టీవో అధికారులు, నేషనల్ హైవే అధికారులు, ఎమ్మార్వో జ్యోతి రత్నకుమారి, ఎంపీడిఓ నూర్జహాన్, ఆర్టీసి అధికారులు, ఆర్ అండ్ బి డిఈ సుబ్బరాయుడు, పంచాయితీరాజ్ ఏఈ కమాల్‌సాహేబ్ తదితర అధికారులు పాల్గొన్నారు.



## సర్వజన ఆసుపత్రిలో పడకేసిన.. పారిశుధ్యం..!



**నంద్యాల హాస్పటల్,నవంబరు 6, ప్రభాతవార్త:**

పట్టణంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆవరణం లో గత కొంత కాలంగా పారిశుధ్యం పడకేసిన పట్టించుకోవడంలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఆసుపత్రి భవనం ఆవరణంలో పెద్ద చెత్త డ్రమ్ములు పూర్తిగా నిండి చుట్టుప్రక్కల గుట్టలు గుట్టలుగా చెత్త చెదారం పడి ధుర్ఘంధం వెదజల్లుతు ధుర్వాసన వ్యాపించడంతో ఆసుపత్రికి వచ్చిన రోగులు, ప్రజలు తీవ్ర రోగాలు గురి అవుతున్నారని స్తానికులు ఆరోపించారు. వైద్యశాల అంటే ప్రాణాలను రక్షించే స్థలం కానీ ఇక్కడ తిష్ట వేసిన చెత్తదారం ప్రాణాలను హారించేలా ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైన అధికారులు స్పంధించి వెంటనే సర్వజన వైద్యశాల ఆవరణంలో పడకేసిన పారిశుధ్యం వైపు చూడాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి.

# నల్లమలలో..వజ్రాల వేట..!

- కష్టాన్ని వదిలి అదృష్ట పరీక్షలో జనం..
- వర్షాకాలం వస్తే చాలు కుటుంబాలు కుటుంబాలు ఇదేపని..
- 365 రోజులు గొడ్డు కష్టం కంటే.. ఒక్కవజ్రం దొరికితే చాలంటూ వెతుకులాట..!



**నంద్యాల, నవంబరు 6,ప్రభాతవార్త ప్రతినిధి :** నలమల అడవి అంటేనే పకృతి అందాలు, అటవీ సంపద, పులులు, వణ్యప్రాణులకు పెట్టింది పేరు అలాంటి అరణ్యములో ఏకంగా వజ్రాలు దొరుకుతున్నాయంటు వాటి కోసం నిత్యము వెతుకులాట ప్రారంభము అయింది. కష్టాని మాని ఏకంగా తమ అదృష్టాని పరీక్షించుకోవడనికి ఏకంగా కుటుంబాలు, కుటుంబాలే తరలి వచ్చి నిద్రాహారాలు మాని పగలు రాత్రి అనే తేడా లేకుండా వజ్రాల కోసం వెతుకులాడుతున్న వైనము గిద్దలూరు, నంద్యాల గ్రామాల మద్యఉన్న సర్వనరసింహా స్వామి దేవాలయ సమీపములోని వజ్రాల వంకలో వేదికగా మారింది. వివరాలోకి వెల్లితే మన రాయలసీమ బ్రిటీసు వారి కంటే మందు రాజులు నవాబులు పాలించారు వారి కాలంలో ఇక్కడ వజ్రాలు రత్నాలు రాసులు పోసి విక్రయించే వారు అ సమయంలో తూకాలు లేకుండా పళ్ల వంతును వాటిని కొలిచి విక్రయాలు జరిగేవి అయితే అయితే బ్రిటీసు వారు మన ఇండియాను అక్రమించుకున్న పిదన ఈ వజ్రాలు, వైడూర్యాలు, రత్నాలను దోచుకుంటున్నారే తపనతో నాటి రాజులు ఇతరులు వాటిని భూమిలో దాచి ఉంచారు.అయితే వారి కాలం అంతరించిన పిదప అవి భూమిలో అయా దేవాలయాలో, సమీపములో అలాగే అడవిప్రాంతాల్లో తర్వాత దాగి ఉండి పోయాయి అయితే కాలానుగుణంగా అవి రుతుపవనాలు మాని సుముద్రాల్లో తుపాన్ లాంటి చెలరేగడముతో వర్షాలు విపరీత మయ్యాయి, దీనితో భూమిలో నాడు దాచిన విలువైన సంపద బయటపుడుతుంది. అలాంటిదే నాడు నల్లమల అడవి సమీపములో ఉన్న సర్వనరసింహాస్వామి దేవాలయ సమీపములోని వజ్రాల వంకలాంటి చాలా చోట్ల ఉండటముతో అవి బయట పడుతున్నాయి. వర్షాకాలం వస్తే చాలు పత్తికొండ నియోజక వర్గంలో జొన్నగిరిలో నేడు గిద్దలూరు, నంద్యాల సమీపములోని సర్వనర సింహాస్వామి దేవాలయం వద్ద ఉన్న వజ్రాల వంకలో ఈ వజ్రాల వేట ఊపందు కుంది. నిత్యము ఏడాది పొడువున కష్మటు చేసిన పలితము శూన్యమని ఒక వజ్రము దొరికితే చాలు తాము లక్షాదికారులం అవుతామని నిత్యము వంకలో వెతుకులాడుతున్నారు. మన జిల్లా నుండే కాకుండా ఏకంగా కర్నూలు. కడప అనంతపురము ఒంగోలు, నెల్లూరు, చిత్తూరు ఇలా ఎపి నలుమూల నుండే కాకుండా తెలంగాణా కర్ణాటక, ఒరిస్సా లాంటి ప్రాంతాల నుండి జనము తరలి వస్తున్నారు. ఇక్కడ ఎవరికే రూ 5లక్షల విలువ చేసే వజ్రం దొరికిందని మాకు దొరుకుందని జనం తమ అదృష్టాన్ని పరీక్షించు కోవడానికి కుటుంబాలు కుటుంబాలు తరలి వచ్చి వెతుకు తున్నారు. వీరి అశను సొమ్ము చేసుకోవడానికి వ్యాపారులు కూడా యంత్రాలను చేతి పట్టి అక్డక తిష్ట వేశారు..వజ్రాలు కాక పోమిన కనీసము ముగ్గురాళ్లు అయిన దొరక పోవునా అనే అశతో వెతుకుతున్నారు.వీరి అవపలించాలని మనం అశిద్దాం.



## పూల మార్కెట్ ఘటనపై డీఎస్పీకి ఫిర్యాదు..




**కర్నూలు, నవంబర్ 6, ప్రభాతవార్త :** కర్నూలు పూల మార్కెట్‌లో ఇటీవల రైతుపై దళారీల దాడి, బెదిరింపుల ఘటన సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ కావడంతో విశ్వ హిందూ పరిషత్ మరియు బజరంగ్ దళ్ కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల భద్రతకూ, మార్కెట్‌లో శాంతి భద్రతకూ ఇది పెద్ద ముప్పుగా మారిందని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కార్యకర్తలు "ఛలో పూల మార్కెట్" కార్యక్రమానికి సిద్ధమవుతుండగా పోలీసు అధికారులు విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్ నాయకులు మరియు కార్యకర్తలతో సమావేశమై, ఘటనపై తప్పనిసరిగా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తదనంతరం కార్యకర్తలు కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్‌ను కలసి, రైతుపై దాడి చేసిన దళారీలపై తక్షణ చర్యలు తీసుకోవాలని, పూల మార్కెట్‌లో అన్ని వర్గాల సమ్మతితో పరిష్కారం చూపాలని లిఖిత పూర్వకంగా ఫిర్యాదు సమర్పించారు. స్థానిక శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానం, శ్రీశైల దేవస్థానం సత్రం పాత బస్టాండ్ వద్ద ఈ సందర్భంగా కొద్దిసేపు పోలీసుల, కార్యకర్తల మధ్య స్వల్ప వాగ్వాదం జరిగినా చివరికి ప్రశాంత వాతావరణంలో డీఎస్పీకి ఫిర్యాదు అందజేయడం జరిగింది. కార్యకర్తలు రైతుల భద్రత కోసం తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. డీఎస్పీ బాబు ప్రసాద్ ఘటనపై పూర్తి విచారణ జరిపి, దళారీలపై చట్టపరమైన చర్యలు తప్పనిసరిగా తీసుకుంటామని భరోసా ఇచ్చారు. డీఎస్పీని కలిసిన వారిలో విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర ప్రముఖు తూముకుంట ప్రతాపరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గోవిందరాజులు, జిల్లా సహ కార్యదర్శి గిరిబాబు, బజరంగ్ దళ్ జిల్లా కోకన్వీనర్లు చామిరాజు శివ సాయినాథ్, తెలుగు భగీరథ, అలాగే గుజరాతి సురేష్, హరికృష్ణ, యశ్వంత్, జయప్రకాశ్ సింగ్, భాస్కర్, అర్జున్, శేఖర్, మధు గౌడ్, అనిల్ సింగ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేసిన జిందాల్ ప్లాంట్ యూనిట్ హెడ్

- విద్యార్థులు చదువులో రాణించాలి... చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యం
- జిందాల్ ప్లాంట్ యూనిట్ హెడ్ సజీష్ గంగాధర్ కురుప్

**గడివేముల, నవంబరు06, ప్రభాతవార్త;**




మండలకేంద్రమైన గడివేములలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన విద్యా ర్థులకు గురువారం జిందాల్ సిమెంట్ ఫ్యాక్టరీ తరపున స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేసినట్లు జిందాల్ ప్లాంట్ యూనిట్ హెడ్ సజీష్ గంగాధర్ కురుప్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం పాఠశాలలో చదువుతున్న 53 మంది విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందజేశామన్నారు. విద్యార్థులు చదువులో రాణించాలని, చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. జిందాల్ ప్లాంట్ యూనిట్ తరపున విద్యార్థుల సంక్షేమానికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. విద్యార్థులు స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గడివేముల మండల కన్వీనర్ మరియు పీఏసీఎస్ ఛైర్మన్ దేశం సత్య నారాయణరెడ్డి, పాఠశాల హెచ్ఎం శ్రీనివాసులు, జిందాల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం..!

**కర్నూలు విద్య, నవంబరు 6, ప్రభాతవార్తః**



స్థానిక బిర్లా గేట్ కూడలి వద్ద జ్యోతిరావు పూలే సావిత్రిబాయి విగ్రహాలకి చుట్టు వేసిన టైల్స్ రోజులు తిరగకుండానే విరిగి పోవడం ప్రజలకు ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ప్రభుత్వ నిధులను టైల్స్‌వేసే పనుల పేరుతో దుర్వినియోగం చేశారని సంబంధిత శాఖపై స్థానికులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం నాణ్యత లేని పనులు ప్రజల్లో అసహనానికి దారితీస్తు న్నాయి.వాస్తవానికి కొన్నిచోట్ల పాతటైల్స్‌ను కొత్తవిగా చూపించి బిల్లులు వేశారు అన్న అరోపణలు వస్తున్నాయి. స్థానికులు ప్రభుత ్వం దీనిపై విశ్లేషనాత్మక దర్యాప్తుచేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజా సొమ్ము ప్రజలకే ఉపయోపడేలా పారదర్శకత ఉండాలని కోరుతున్నారు.

## పని చేయని నిఘా నేత్రాలు..



**తుగ్గలి,నవంబరు 6,ప్రభాతవార్త:** ఒక్క సీసీ కెమరా వంద మంది పోలీసులతో సమానమంటూ పోలీసు అధికారులు చెప్పడం మనం వింటున్నాం. దీనిని బట్టి సీసీ కెమరాలకు పోలీసు విభాగంలో ఎంత ప్రాధాన్యత ఉందో అర్థం చేసుకోవచ్చు. అంత ప్రాధాన్యత ఉన్న నిఘానేత్రాలైన సీసీ కెమరాలు మండల పరిధిలోని పెండేకల్ ఆర్ఎస్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్దనున్న ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన సీసీ కెమరాలు పని చేయడంలేదు. నేరాల నియంత్రణ,నిఘా కోసం ఏర్పాటు చేసిన నిఘా నేత్రాలు పర్యవేక్షణ లేక నిరూపయోగంగా మారాయని స్తానికులు పెదవి విరుస్తున్నారు. దీంతో గ్రామంలో ఎప్పుడు ఎలాంటి సంఘటనలు జరుగుతాయో అని భయపడుతున్నామని స్తానికులు అంటున్నారు. నేరసుథలను పట్టుకోవడంలో వందలాది పోలీసులకు సమానంగా పని చేయగలసీసీ కెమరాల నిర్వహాణను పునరుద్దరించి మరమ్మత్తులు చేపట్టి అవి సక్రమంగా పని చేసేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## డిసెంబర్ 13న జాతీయ లోక్ అదాలత్

- ఆదోని రెండవ అదనపు జిల్లా జడ్జి పి.జె.సుధ



**ఆదోనిలీగల్, నవంబరు06, ప్రభాతవార్త;** డిసెంబర్ 13న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ఆదోని రెండవ అదనపు జిల్లా జడ్జి పి.జె.సుధ తెలిపారు. గురువారం జడ్జి మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ ద్వారా కోర్టులో పెండింగ్‌లో ఉన్న రాజీ కాదగిన క్రిమినల్ కేసులను, సివిల్ కేసులను, మోటార్ యాక్సిడెంట్ కేసులను పరిష్కరించు కోవచ్చ న్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని కోరారు. రాజీనే రాజమార్గమని, ఇరువర్గాల వారు కూర్చొని మాట్లాడుకుని ఇరువురి సమ్మతం మేరకే రాజీ కావొచ్చని సూచించారు. రాజీ అయిన తర్వాత లోక్‌అదాలత్ ద్వారా కేసులను కొట్టి వేయడం జరుగుతుందన్నారు. ఈ కేసులు అప్పీల్‌కు వెళ్లే అవకాశం ఉండదని తెలియజేశారు.

## అవినీతి అధికారులను వదలం

- ఏసీబీ డిఎస్పీ సోమన్న



**ఆళ్లగడ్డ, నవంబరు 6, ప్రభాతవార్తః** అన్నిశాఖల్లో ఉన్న అవినీతి అధికారులను వదలమని అవినీతి నిరోధకశాఖ డిఎస్పీ సోమన్న స్పష్టం చేశారు. గురువారం ఆళ్లగడ్డ సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలో రెండవరోజు వరుసగా అవినీతి నిరోధకశాఖ అధికారులు సోదాలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సబ్‌రిజిస్టర్ కార్యాలయంలో తవ్వేకొద్ది అవినీతి లీలలు బయటపడడంతో సోదాలు మరిని ్న రోజులు కొనసాగుతాయని స్పష్టం చేశారు. రూ.100ల విలువైన నాన్ జూడిషియల్‌స్టా ్ంప్‌లు 103లను రికార్డుల్లో పొందపరచలేదని గుర్తించడం జరిగిందన్నారు. అలాగే సీనియర్ అసిస్టెంట్ డాక్యుమెంట్ రైటర్ల ద్వారా గూగుల్‌పే ద్వారా కొంతమొత్తాన్ని చేయించుకున్నట్లు వెలుగుచూడడం జరిగిందన్నారు. చుక్కల భూములు, ప్రభుత్వ భూముల సైతం తప్పుడు సర్వేనంబర్లతో రిజిస్ట్రర్ జరిగినట్లు తమ తనిఖీల్లో గుర్తించడం జరిగిందని తెలిపారు. ఉన్నతాధికారుల అదేశాల మేరకు మరింత లోతుగా వెళ్లి దర్యాప్తు చేపట్టడం జరుగుతుందని అవినీతి అధికారులను వదిలేప్రసక్తిలేదని ఆయన తెలిపారు.

## స్వదేశి వస్తువులను వాడండి.. విదేశీ వస్తువులను విస్మరించండి..!

- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శివకృష్ణయాదవ్



**బనగానపల్లె, నవంబరు 6, ప్రభాతవార్తః**

పట్టణంలోని కంకర గుర్రెడ్డి డిగ్రీ కళాశాలలో బిజెపి పట్టణ అధ్యక్షులు యాదగిరి ఆధ్వర్యంలో స్వదేశి వస్తువుల వాడకంపై ప్రచారం చేశారు. ఈకార్య క్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శివకృష్ణయాదవ్ పాల్గొని మాట్లాడుతూ స్వదేశి వస్తువుల వాడకంపై అవగాహన కల్పించారు. విదేశి వస్తువులు కొనుగోలుచేయడం, వాడడం వల్ల దేశానికి జరుగుతున్న నష్టం వివరించి ప్రతిఒక్కరు స్వదేశి వస్తువులను వాడాలన్నారు. చుట్టుపక్కలవారితో కూడ స్వదేశి ఉద్యమంలో భాగస్వామ్యంచేయాలని కళాశాల విద్యార్థులకు సూచించారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు శరత్‌చంద్రకుమార్, తిరుమలయ్య, సుధీర్, కళాశాల సిబ్బంది నాగేశ్వర్‌రెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా గౌరమ్మ పండుగ వేడుకలు



**ఆలూరు, నవంబరు 6, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఆలూరు కోటవీధిలో గురువారం గౌరమ్మ పండుగ వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మమిళలు పెద్దఎత్తున పాల్గొని అత్యంత భక్తిశ్రద్దలతో గౌరమ్మ పూజలు చేశారు. పూలతో, మామిడి ఆకులతో అలంకరించిన మండ పాలలో మహిళలు సాంప్రదాయ వస్త్రధారణలో పూజా కార్యక్రమాలు నిర్వహించి గ్రామ దేవతకు పసుపు కుంకుమలతో ప్రత్యేక అభిషేకాలు చేశారు. పండుగ సంధర్భంగా కోటవీధి మొత్తం పూలతో, దీపాలతో వెలుగులు విరజిమ్మగా సాంప్రదాయ గీతాలు హారతులతో వాతావరణం భక్తిమయంగా మారింది. పూజల అనంతరం మహిళలు పరస్పరం తాంబులతాలు ఇచ్చిపుచ్చుకొని పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.

## భూకబ్జాలపై చర్యలు తీసుకోండి.. :ఎమ్మెల్యే

**పత్తికొండ, నవంబరు 6, ప్రభాతవార్త :**

పత్తికొండ నియోజకవర్గంలో ఎక్కడైన భూ కబ్జాలు జరిగితే వెంటనే చర్యలు తీసుకోవాలని నియోజకవర్గం ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ అన్నారు. గురువారం స్తానిక ఆర్‌అండ్‌బీ కార్యాలయం ఆవరణంలో పట్టణంలోని చెరువుకట్ట, కడబొమ్మ కింది భాగాన్ని ఆక్రమించిన కబ్జాదారులపై చర్యలు తీసుకొని చురువులను పరిరక్షించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడటంలో రెవిన్యూ, మైనింగ్, ఇరిగేషన్ అధికారులు సంవత్సరాల తరబగడి ఎందుకు నిర్లక్ష్యం వహించారని ఎమ్మెల్యే ప్రశ్నించారు.

## ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరం



**చిప్పగిరి, నవంబర్ 06, ప్రభాతవార్త :**

ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాలను రైతులు గ్రామాలలో ప్రతినియోగం చేసుకోండి అని అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ టి.ధనుంజయ పేర్కొన్నారు. గురువారంచిప్పగిరి మండలంలోని దౌలతాపురం గ్రామంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం చిప్పగిరి వెటర్నరీ డాక్టర్ దినకర బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు.. ఈ గర్భకోశ వ్యాధుల శిబిరంలో ఆవులు, గేదెలకు సంబంధించిన గర్భకోశ వ్యాధుల సంబంధిత పరీక్షలు, చికిత్సలు, అవగాహన కార్యక్రమాలు గ్రామస్తులకు నిర్వహించారు. ఆలూర్ అసిస్టెంట్ డైరెక్టర్ డా. టి. దనంజయ, చిప్పగిరి వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా. పి. దినాకర్ బాబు, రామదుర్గం వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా. కృష్ణ నాయక్ పాల్గొని పశువుల యజమానులకు పశు సంరక్షణ, సంతానోత్పత్తి పద్ధతులు మరియు ఆరోగ్య నిర్వహణపై విలువైన సూచనలు అందించారు. వెటర్నరీ శాఖ పార సిబ్బంది, పశుసంవర్ధక సహాయకులు మరియు గోపాల మిత్రులు పాల్గొన్నారు. గ్రామంలోని పశుపోషకులు హాజరై తమ పశువులకు చికిత్సలు మరియు పరీక్షలు చేయించుకున్నారు. పశుపోషకులకు ఆధునిక పశు సంరక్షణ పద్ధతులపై అవగాహన కలిగించడంతో పాటు, పశువుల ఉత్పాదకతను పెంపొందించడమే లక్ష్యంగా పశుసంవర్ధక శాఖ ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. , ఈ శిబిరంలో 41 పశువులకు పరీక్షలు మరియుచికిత్సలు అందించినట్లు చిప్పగిరి వెటర్నరీ డాక్టర్ దినాకర్ బాబు విలేకరులకు తెలిపారు.

## చిప్పగిరి ఎస్సీ కాలనీలో దొంగతనం



**చిప్పగిరి, నవంబర్ 06, ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన చిప్పగిరి ఎస్సీ కాలనీలో ఓ ఇంట్లో దొంగతనం జరిగిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. చిప్పగిరి గోవిందమ్మ పాపన్న దంపతుల ఆర్డిటి గృహంలో దొంగలు తలుపుల తాళాలు పగలగొట్టి ఇంట్లో వెళ్లి 10 వేల రూపాయలు నగదు, కొత్త చీరలను తీసుకెళ్లినట్లు బాధితులు చిప్పగిరి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో విషయం తెలుసుకున్న చిప్పగిరి ఎస్సై సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ట్రైనింగ్ ఎస్ఐ రాజకుల్లాయప్ప, హెడ్ కానిస్టేబుల్ ఖాదర్బాషా దొంగతనం జరిగిన ఇంటి వద్దకు వెళ్లి వివరాలను సేకరించారు. అనంతరం అనుమానితుల ఆచూకీ కోసం విచారణ చేస్తున్నట్లు పోలీసులు విలేకరులకు తెలిపారు.

## ధర్తీ ఆబా భగవాన్ బిర్సా ముండా జయంతి

**కర్నూలు అర్బన్, నవంబర్ 6, ప్రభాతవార్త :**



ధర్తీ ఆబా భగవాన్ బిర్సా ముండా జయంతి జన్ జాతీయ దినోత్సవం కార్యక్రమాల్లో భాగంగా గిరిజన విద్యార్థులలో ప్రతిభా పోటీలు నిర్వహించారు. కర్నూలు జిల్లాలో నవంబర్ 01 నుండి 15 వరకు నిర్వహించబడుతున్న ధర్తీ ఆబా భగవాన్ బిర్సా ముండా జయంతి మరియు జన్ జాతీయ గౌరవ దినోత్సవం (జే.జే.జి.డి) కార్యక్రమాల సందర్భంగా, జిల్లా కలెక్టర్ ఏ. సిరి ఆదేశాల మేరకు గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో నడుస్తున్న పాఠశాలల్లో వివిధ పోటీలను జిల్లా గిరిజన సంక్షేమ అధికారి దేవల్ల సురేష్ విచ్చేసి పోటీలను తిలకించారు. ఈ సందర్భంగా కర్నూలు అర్బన్ పరిధిలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, బి. క్యాంపు ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల, బి. క్యాంపు తో పాటు ఆలూరు మరియు తుగ్గలి ప్రాంతాల్లో నడిచే విద్యాసంస్థలలోని విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాస రచన మరియు ఇతర సాంస్కృతిక రంగాల పోటీలు నిర్వహించబడ్డాయని తెలిపారు. కర్నూలు టౌన్ లోని రెండు పాఠశాలలను సందర్శించిన దేవల్ల సురేష్ నిర్వహణ, విద్యార్థులు పాల్గొన్న తీరు మరియు తరగతి గదుల పరిస్థితులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ పాఠశాల ప్రిన్సిపాల్ ఏం. సలోమి, ఉపాధ్యాయులు, సిబ్బంది, స్టూడెంట్స్ పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు విద్యార్థికి కాలిన గాయాలు



**వెల్దుర్తి, నవంబర్ 6, ప్రభాతవార్త :**

క్రిషగిరి మండలం తెగదొడ్డి గ్రామానికి చెందిన నాగరాజు కుమారుడు 11 సంవత్సరాల విద్యారి మహేంద్రకు గురువారం పొలంలో ప్రమాదవశాత్తు కాలిన గాయాలు అయ్యాయి.ఉమ్మడి జిల్లాలోని ఓ హాస్టల్‌లో చదువుతున్న మహేంద్రకు జ్వరం రాగా తమ స్వగ్రామానికి చేరుకున్నాడు.అయితే ఇంట్లో ఒక్కడు ఉండలేక తల్లితండ్రులతో కలిసి పొలానికి వచ్చాడు.పొలంలోని ప్రత్తిపంట కట్టెలు తండ్రి అంటించగా ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి ఆ విద్యార్థిపై పడడంతో దుస్తులు అంటుకొని గాయాలపాలయ్యాడు.దీంతో కుటుంబసభ్యులు గమనించి వెల్దుర్తి సిహెచ్‌సికి తీసుకువచ్చారు.అయితే వెల్దుర్తిలో వైద్యులు వైద్యసేవలు అందించి మెరుగైన చికిత్సలకై కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## విద్యార్థులు సామాజిక సృహా, సామాజిక భాధ్యత కలిగి ఉండాలి

- రిటైర్డ్ జడ్జి మోహానరావు



**నందికొట్కూరు, నవంబరు 6,ప్రభాతవార్త:** విద్యార్థినీ విద్యార్థులు సామాజిక సృహ సామాజిక భాధ్యత కలిగి ఉండాలని రిటైర్డ్ జడ్జి పల్లె మోహన్‌రావు అన్నారు. గురువారం స్తానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ మరియు కళాశాల పూర్వపు విద్యార్థుల ఆధ్వ ర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్తీక వన సమారాధన, వన మహోత్సవం, వనం మనం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన హరితాంధ్ర మిషన్ అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.రంగముని అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి రిటైర్డ్ జడ్జి హాజరై మాట్లాడుతు వృద్దులు, వికలాంగులు,నిస్సాహాయులకు మానవతా దృక్పథంతో సహాయం అంధిం చాలని, తాను జడ్జిగా సర్వీసులో ఉన్నప్పుడు రిటైర్డ్ అయిన తర్వాత కూడా సామాజిక సేవా కార్య క్రమాలలో పాల్గొంటున్నానని ఆయన తెలిపారు. చెట్లు నాటడం కూడా గొప్ప కార్యమని, అవి భావి తరాల భవిషత్తుకు మేలు చేస్తుందన్నారు. అనంతరం పూర్వపు విద్యార్థులు కళాశాల ఆవరణంలో దాదాపు 100 వరకు మొక్కలు నాటారు. వైస్ ప్రిన్సిపాల్ రవి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కె.ఖాజా హుస్సేన్, అధ్యాపకులు అద్యాపకేతరులు, మాజీ ఉప సర్పంచ్ నరసింహారెడ్డి, పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు మండ్లెం రామిరెడ్డి, శివరాముడు, అర్జు శ్రీను, శ్రీకాంత్‌గౌడ్, రంగస్వామి పాల్గొన్నారు.

## అధిక లోడ్ ఆటోలు సీజ్..

**కోసిగి, నవంబరు 6, ప్రభాతవార్త :**



ఆటోలోని పరిమితికి మించి ప్రయాణికులతో వెళ్తున్న అధిక లోడ్ ఆటోలను ఎస్ఐ రమేష్ రెడ్డి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగింది. గురువారం రోడ్డు భద్రతలో భాగంగా నిర్వహించిన తనిఖీ లో భాగంగా అధికంగా ప్రయాణికులను తీసుకుని వెళ్తున్న రెండు ఆటోలపై రైడ్ చేసి 4 ఆటోలను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమేష్‌రెడ్డి తెలిపారు. పరిమితికి మించి ఆటోలలో ప్రయాణికులను తీసుకుని వెళ్లడం వల్ల కలిగే ప్రమాదాల గురించి ఆటో డ్రైవర ్లకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.. గ్రామంలోని అన్ని ఆటోల డ్రైవర్లను పిలుపించి రోడ్డు భద్రత గురించి సూచనలు చేసారు.. ముఖ్యంగా విద్యార్థులను తీసుకెళ్తున్న ఆటో వారు తప్పని సరిగా జాగ్రత్తలను పాటించాలన్నారు. వేగంగా ఆటోలను నడపరాదని, రోడ్లపై విన్యాసాలు చేయరాదని డ్రైవర్లకు సూచించారు.. నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే డ్రైవర్లపై తప్పనిసరిగా శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని, లైసెన్సులను రద్దు చేయిస్తానని హెచ్చరించారు. వీరితో పాటుశిక్షణ ఎస్ఐ కూడా పాల్గొన్నారు..

## మానవత్వం చాటుకున్న మండలాధ్యక్షులు భీంరెడ్డి



**మంత్రాలయం, నవంబరు06,ప్రభాతవార్త;** మంత్రాలయం మండల వైసీపీ అధ్యక్షులు గుర్రెడ్డి భీంరెడ్డి తన మానవత్వం చాటు కున్నారు. మంత్రాలయం నంచి తన సొంత గ్రామమైన 52-బసాపురంకు గురువారం కారులో వెళ్తున్న సమయంలో చెట్నహళ్లి సమీపంలో ఓ రోడ్డు ప్రమాదం జరిగింది. ఇందులో కొంతమంది గాయాలపాల య్యారు. భీంరెడ్డి వెంటనే తన కారును ఆపి గాయాలపాలైన వారికి తాగునీటిని అందించి సపర్యలు చేశారు. వైద్య నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మానవత్వం చాటుకున్న భీంరెడ్డిని ప్రజలు మెచ్చుకున్నారు.

## జోరుగా ప్రారంభమైన రబీసాగు

**రుద్రవరం, నవంబరు 6, ప్రభాతవార్తః**

ఖరీఫ్ సీజన్ ముగిసి తిరిగి రబీలో పంటలు సాగుచేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. ఖరీఫ్‌లో సాగుచేసిన పంటలు దిగుబడులు పూర్తిగ తగ్గి పెట్టుబడులు కూడ రాకపోవడంతో రైతులకు నష్టాలే మిగిలాయి. వాటిని అధిగమించేందుకు రైతులు మొక్కజొన్న, వేరుశనగ విత్తనాలను విత్తుతున్నారు. మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అప్పనపల్లె, పెద్దకంబలూరు, కందిర్లపల్లె గ్రామాల్లో జోరుగా మొక్కజొన్న, వేరుశనగ సాగుచేస్తున్నారు. వర్షాలు కొద్దిగా తగ్గడంతో రైతులు తమ పంట పొలాలను ట్రాక్టర్‌లతో సేద్యాలుచేసి కూలీలతో మొక్కజొన్న విత్తనాలను నాటిస్తున్నారు.

# బాలికల గురుకులంలో సమస్యలు వుంటే చెప్పండి..పరిష్కరిస్తాం..!

- మండల ప్రత్యేక అధికారి నగేష్ - మండల అభివృద్ధి అధికారి సుమిత్రమ్మ





**పగిడ్యాల, నవంబరు 6, ప్రభాతవార్త :** సమస్యలు ఏమైనా వుంటే చెప్పండి పరిష్కరిస్తామనీ మండల ప్రత్యేక అధికారి నగేష్ అన్నారు. నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం లక్ష్మాపురం అంచవద్ద ఉన్న బిఆర్. అంబేద్కర్ గురుకుల బాలికపాఠశాలను గురువారం ప్రత్యేక అధికారి నగేష్, ఎంపిడిఓ సుమిత్రమ్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ హైమావతి ప్రతే ్యక అధికారి నగేష్ ఎతరగతి నుండి ఎతరగతి వరకు బాలికలు పాఠశాలలో ఎంతమంది చదువుతున్నారు. ఎంతమంది ఉపాధ్యాయినీలు ఉన్నారనీ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ హైమావతిని ప్రశ్నించారు. 5వ తరగతి నుండి ఇంటర్మీడియెట్ వరకు 623 మంది బాలికలు చదువుతున్నారనీ, 27మంది ఉపాధ్యాయినీలు పనిచేస్తున్నారనీ ప్రిన్సిపాల్ సమాధానం ఇచ్చారు. గత సంవత్సరం నిర్వహించిన పరీక్షలలో ఫలితాలు ఎలా వచ్చాయనీ అడుగగా 98శాతం ఉత్తీర్ణులయ్యారనీ, ఒక్కరు మాత్రమే పెయిల్ కావడం జరిగిందనీ తెలిపారు. అదేవిధంగా పాఠశాలలో చదివిని బాలికలు డాక్టర్లు, ఇంజీర్లు గానీ ఉన్నతస్థాయిలో ఉన్నారా అనీ ప్రశ్నించారు. సాఫ్టవేర్ ఇంజనీర్లుగా మరికొందరు వివిధశాఖలలో ఉద్యోగాలు చేస్తున్నారనీ ప్రిన్సిపాల్ సమాధానం ఇచ్చారు.అనంతరం పాఠశాలలోని బాలికల గదులను పరిశీలించారు. గదులను పరిసరాలను శుభ్రపరుస్తున్నారా లేదా. అపరిశుభ్రంగా వుందా దుర్వాసన వస్తుంది కదా అనీ ప్రత్యేక ప్రశ్నించగా ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తున్నామనీ, నీటి సమస్య ఉందనీ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ తెలిపారు.. భోజనవతతి ఏలావుంది, మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అనీ బాలికలను ప్రశ్నించగా భోజన పెడుతున్నారని బాలికలు సమాధానం ఇచ్చారు. ఏమైనా మీకు సమస్యలు ఉన్నాయా.. అన్నీవసతులు బాగున్నాయా ఏమైనా సమస్యలు ఉంటే చెపితే పరిష్కరిస్తామనీ ప్రత్యేక అధికారి తెలిపారు. అనంతరం వంటగదిని పరిశీలించి అన్నం ఉడికిందా లేదా అనీ చూశారు. మెను ప్రకారం భోజనం తయారు చేస్తున్నారా అన్నంలోకి పప్పు, కూరగాలయల తో పాటు మజ్జి గనా .. లేక గడ్డ పెరుగు పెడుతున్నారా అనీ పాత్రలోవున్న పెరుగును పరిశీలించారు. అనంతర స్టోర్ రూంను, కూరగాయల గదిని వంటకు సంబంధించిన నిత్యావసర సరుగులను చూశారు. ఒకేషన్ గదిని ప్రత్యేక అధికారి నగేష్, ఎంపిడిఓ సుమిత్రమ్మ పరిశీలించారు. ఏలాంటి సబ్ జెక్టులను బోధిస్తున్నారనీ టీచర్‌తో మాట్లాడారు. బ్లీచింగ్‌పౌడర్ కావాలనీ సిబ్బంది అడుగగా ఎంపిడిఓ సుమిత్రమ్మ లక్ష్మాపురం సర్పంచ్‌కు ఫోన్‌చేసి రెండు బ్యాగులు అందజేస్తారు మీ సిబ్బంది వెళ్లితెచ్చుకోమనీ చెప్పారు. ఈకార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ హైమావతి, పాఠశాల ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు. ఎస్సీ బాలుర వసతి గృహం పరిశీలించిన మండల ప్రత్యేక అధికారి నగేష్ : మండల కేంద్రమైన పగిడ్యాలలోని సాంఘీక సంక్షేమ వసతి గృహాన్ని మండల ప్రత్యేక అధికారి నగేష్, ఎంపిడిఓ సుమిత్రమ్మ పరిశీలించారు. అనంతరం ఎపి మోడల్‌స్కూల్‌ను తనిఖీ చేశారు. ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ మల్లికార్జునరెడ్డిని ఎంత మంది విద్యార్థినీ విద్యార్థులు విద్యాబోధన చేస్తున్నారు. వసతి గృహంలో ఏతరగతి నుండి బాలికలకు వసతి గృహంలో వున్నారనీ వివరాలు అడిగి ప్రత్యేక అధికారి తెలుసుకున్నారు.



## మట్కా ఆడితే జీవితాలు మటాష్..

- మట్కారాయుళ్లకు ఎస్ఐ రమేష్‌రెడ్డి చురకలు..

**కోసిగి, నవంబరు 6, ప్రభాతవార్త :** మట్కా జీవితాలను నాశనం చేస్తుందని, ముఖ్యంగా మహమ్మారి మట్కాను ఆడితే జీవితాలు మటాష్ అవుతాయని ఎస్ఐ రమేష్‌రెడ్డి అన్నారు..గురువారం కోసిగి మండల పరిధిలో గతంలో మట్కా రాసే అలవాటు ఉన్న వ్యక్తులను పోలీసుస్టేషన్‌కు పిలుపించి ఎస్ఐ రమేష్‌రెడ్డి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు.. గతంలో ఎవరైనా మట్కా ఆడే అలవాటు ఉన్న వారు ప్రస్తుతం మానుకున్నప్పటికి వారికి మాత్రం మట్కా ధ్యాస ఉంటుందన్నారు..అయితే ఎవరైనా మట్కా రాసినా, అందుకు సంబందించి మట్కా చీటీలను కలిగి ఉండినా, లేక మట్కా డబ్బులు ఎవరికైనా కట్టినట్లు తెలిసినా వారిపై చట్ట పరంగా కఠినమైన చర్యలు ఉంటాయన్నారు.. మట్కాను నిర్వహిస్తున్నట్లు తమకు తెలిస్తే గ్రామ బహిష్కారం చేయబడుతుందని, అంతేకాక వారికి ఉన్న రేషన్‌కార్డును రద్దు చేయించడం జరుగుతుందని హెచ్చరించారు..దీనిని గుర్తించుకుని మట్కా జోలికి వెళ్లరాదన్నారు.. అనంతరం గతంలోమట్కాను నిర్వహించే వారి ఇళ్లకు రాత్రి వేళ వెళ్లి ఇంటిని, సెల్‌ఫోన్‌లను తనిఖీ చేసారు..



## భక్తిశ్రద్ధల నడుమ గౌరవమ్మ వేడుకలు..

- కలశాలతో గౌరమ్మ ఆలయానికి వెళ్లి పూజలు చేసిన బాలికలు, మహిళలు





**హోలహర్వి, నవంబరు06, ప్రభాతవార్త;** మండలంలోని బాపురం, గూళ్యం, చింతకుంట తదితర గ్రామాల్లో గురువారం గౌరమ్మ వేడుకలు భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా జరిగాయి. అమ్మవారికి ఆకుపూజలు, పంచామృతాభిషేకం, గణపతిపూజ తదితర విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి మంగళహారతులు, కోలాట, పాటలు పాడుతూ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో చక్కెర హారతులు ఇచ్చి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి విగ్రహాలను ఊరేగింపుగా చేసి మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణాలు కిటకిటలాడాయి.

## జాతీయ స్థాయి క్రికెట్‌కు విద్యార్థి ఎంపిక

- విద్యార్థిని అభినందించిన కళాశాల కరస్పాండెంట్ యజ్ఞం మాధవ్, ప్రిన్సిపాల్ సునీత,

**మద్దికెర, నవంబరు06, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మద్దికెరలోని కాలువ శ్రీరాములు, లక్ష్మీ దంపతుల కుమారుడు కాలువ యువరాజు జాతీయ స్థాయిలో క్రికెట్‌లో ఫాస్ట్ బౌలింగ్‌కు ఎంపికైనట్లు తల్లిదండ్రులు గురువారం తెలిపారు. శ్రీకాకుళంలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్-19 విభాగంలో అత్యున్నత ప్రదర్శన చూపించడంతో జాతీయస్థాయికి ఎంపిక కావడం జరిగిందన్నారు. యువరాజ్ గ్రామంలో విద్యాసాయి జూనియర్ కాలేజీలో ఎంపీసీ రెండో సంవత్సరం చదువుతున్నాడన్నారు. కళాశాల కరస్పాండెంట్ యజ్ఞం మాధవ్, ప్రిన్సిపాల్ సునీత, గ్రామస్తులు విద్యార్థిని అభినందించారు. తమ కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రీడల్లో రాణించేలా శిక్షణ ఇస్తున్నట్లు వారు తెలిపారు.



## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

- ఎస్ఐ విజయ్‌కుమార్

**మంత్రాలయం, నవంబరు06, ప్రభాతవార్త;** అసాంఘిక కార్యకలాపాలైన మట్కా, గ్యాంబ్లింగ్ తదితర వాటికి ఎవరైనా పాల్పడినా, నిర్వహించినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని మాధవరం ఎస్ఐ విజయ్‌కుమార్ హెచ్చరించారు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ విలేకరులతో మాట్లాడుతూ ఎవరైనా గ్రామాల్లో మట్కా రాసినా లేదా ఆడినా అలాంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పద్ధతి మార్చుకోకుండా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ ఉంటే అలాంటి వారిపై పీడీ యాక్ట్ నమోదు చేసి జిల్లా బహిష్కరణ చేస్తామని హెచ్చరించారు. ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతూ ఉంటే ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు.



## రాష్ట్రస్థాయి జూడో పోటీలకు శ్రీనవనంది విద్యార్థులు ఎంపిక

**నందికొట్కూరు, నవంబరు 6, ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీనవనంది హైస్కూల్ విద్యార్థులు నంద్యాలలో జరిగిన ఎస్.జి.ఎఫ్. జిల్లా స్థాయి పోటీలలో అత్యంత ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయి జూడో పోటీలకు సి.చరణ్, హిమతేజ, అల్తాఫ్ ఆలీ ఎంపిక అయినట్లు పాఠశాల చైర్మన్ బి.శ్రీధర్ తెలిపారు. గురువారం పాఠశాలలో ఆయన క్రీడాకారులను అభినంధించారు. ఈ నెల 7 నుండి 9వ తేదీ వరకు కాకినాడ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలో మంచి ప్రతిభ కనపరిచి మంచి పేరు తేవాలని ఆయన తెలిపారు.



## వెల్దుర్తిలో అనారోగ్యంతో రిటైర్డ్ ఉద్యోగి మృతి

**వెల్దుర్తి, నవంబర్6, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణానికి చెందిన రిటైర్డ్ బిఎస్ఎన్ఎల్ ఉద్యోగి లాలు(75) గురువారం అనారోగ్యంతో తన ఇంట్లోనే మరణించాడు.ఈ విషయం తెలుసుకున్న తెదేపా సీనియర్ నాయకులు, మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్ అతని ఇంటికి వెళ్లి మృతదేహానికి నమస్కరించి కుటుంబసభ్యులను ఓదార్చారు. అతని కుమారుడు ఖాజాహుస్సేన్‌ను,కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. ఆ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని మాజీ ఎంపిపి భరోసా ఇచ్చారు. ఆయనతో పాటు హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు హరిసింహానాయుడు,వాల్మీకి నాయకులు నాగేశ్వరరావు, రంగస్వామి సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.అతని కుమారుడు ఖాజాహుస్సేన్ ఓ యూట్యూబ్ చానెల్ నడుపుతూ పాత్రికేయుడిగా ఉండడంతో జర్నలిస్టులు సైతం అతని కి, కుటుంబసభ్యులకు తమ సంతాపం తెలియజేశారు.



## ఆలూరు మోడల్ స్కూల్‌లో.. సైబర్ నేరాలపై అవగామాన సదస్సు

**ఆలూరు,నవంబరు 6,ప్రభాతవార్త:** పట్టణంలోని మోడల్ స్కూల్‌లో గురువారం సైబర్ నేరాలు, మహిళల భద్రత, ఈవ్ టీజింగ్ వంటి అంశాలపై జరిగిన అవగాహన సదస్సు లో సి.ఐ.రవిశంకర్‌రెడ్డి, ఎస్సై మన్మధ విజయ్ ప్రత్యేక అతిథులుగా హాజరై విద్యార్థులకు మార్గదర్శకాలు చేశారు. సిఐ మాట్లాడుతు ప్రస్తుతం యువత సోషల్ మీడియాలో జాగ్రత్తలు పాటించక పోవడం వల్ల సైబర్ మోసాలకు గురి అవుతున్నారని, అపరిచిత లింకులు, సందేశాలు, ఆప్స్‌పై నమ్మకం ఉంచకూడదు, మహిళలపై ఈవ్ టీజింగ్ వేధింపులు వంటి ఘటనలు చట్టపరంగా తీవ్రమైన నేరాలని, ఇలాంటి వాటిని చూసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అలాగే విద్యార్థులు మంచి పౌరులుగా ఎదగాలంటే సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులతో సకాలంలో చర్చించడం అలవాటు చేసుకో వాలని సూచించారు.ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్తినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలం

**ఆస్పరి, నవంబరు 6, ప్రభాతవార్త:** రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగాఆ విఫలమైందని సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్ దేశాయ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని బిల్లేకల్లు గ్రామంలో సిపిఎం మడల కార్యదర్శి బాలకృష్ణ ఆధ్వర్యంలో జీపుజాత కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతు అతివృష్టి అనావృష్టి కారణంగా జిల్లాలో అధిక వర్షాల రైతులు సాగగు చేసిన పత్తి పంటలు పూర్తిగా దెబ్బతిని తీవ్రంగా నష్టపోయారన్నారు. ఉల్లి పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు రోడ్లపై డ్రడైనేజీలలో రాశులుగా పోసిన దృశ్యాలు ప్రభుత్వం దృష్టికి వెళ్ళిన ఆదుకోవడానికి ప్రభుత్వం ముందుకు రావడంలేదన్నారు. జిల్లాలో అత్యంత వెనుకబడిన ఆలూరు నియోజకవర్గం అనిప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం వల్ల అభివృద్దికి నోచుకోవడలేదని,, వేదావతి ప్రాజెక్టు పరిధిలోకి ఆస్పరి మండలాన్ని చేర్చి తాగునీరు సాగునీరు అంధించాలని తెలిపారు. పందికోన రిజర్వాయర్ నుండి ఆస్పరి మడలానికి పైప్‌లైన్ ద్వారా నీళ్ళు ఇవ్వాలన్నారు. సిపిఎం నాయకులు రంగ స్వామి, సీనియర్ నాయకులు నరసింహులు, వీరభద్ర, డివైఎఫ్ఐ నాయకులు శ్రీకాంత్ పాల్గొన్నారు.



## నంద్యాల జిల్లా మహాసభకు తరలిరండి

- ఏఐటియుసి సెక్రేటరి పిలుపు

**కొలిమిగుండ్ల, నవంబరు 6, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఉన్న నంద్యాలలో నవంబరు 9న జరిగే జిల్లాస్థాయి మహాసభలకు మండలంలోని స్కూల్ అయాలు, స్వీపర్లు, మహాసభలను విజయవంతం చేయాలని ఏఐటియుసి యూనియన్ మండల సెక్రెటరీ మహేష్ పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ కొలిమిగుండ్ల మండలంలోని జడ్పీహెచ్ స్కూల్‌ను సందర్శించి అక్కడున్న అయా స్వీపర్స్‌ను కలిసి వారి సమస్యలు తెలుసుకొని ఏఐటీయుసి మీ తరపున నిలబడి పనిచేస్తుందని నంద్యాల్లో జరిగే జిల్లా మహాసభలకు హాజరుకావాలని వారిని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో తక్కువ వేతనాలతో పనిచేస్తున్న అయాలు, స్వీపర్ల హక్కులను సాధించడానికి మహాసభ కీలకంగా ఉండబోతుందని ప్రతిఒక్కరు ఈమహాసభకు హాజరుకావాలని మండలంలోని అయాలు స్వీపర్లు తప్పక హాజరుకావాలని కోరారు. ఈకార్యక్రమంలో స్కూల్ అయాలు కుమారి, సూరమ్మలు పాల్గొన్నారు.



## చెట్లు ప్రగతికి మెట్లు

**కర్నూలు విద్య, నవంబరు 6, ప్రభాతవార్త:** విద్యార్థులు ప్రకృతి పరిరక్షణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా న్యాయసేవాధికార కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జీ బి లీలా వెంకటశేషాద్రి అన్నారు. క్లస్టర్‌యూనివర్శిటి పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా.ఎం ఇందిరాశాంతి ఆధ్వర్యంలో విద్యార్థులు మొక్కలు నాటారు. ప్రభుత్వ అదేశాల మేరకు కార్తీక వనస మారాధనలో భాగంగా వనమహోత ్సవాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా గురువారం సీనియర్ సివిల్ జడ్జీ లీలా వెంకటశేషాద్రి మాట్లాడుతూ మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారు. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణ గ్రీనరీ పెంపు, వాతావారణ మార్పులను తగ్గ ్గించుకోవడం వంటి ప్రధాన లక్ష్యాలు ఉన్నట్లు తెలిపారు. కళాశాల అవరణలో ఉసిరి, రావి, మర్రి, ఆశోక, అశ్వత వంటి ఔషధ విలువలు కలిగిన పచవటి మొక్కలు నాటారు. ప్రిన్సిపాల్ ఇందిరాశాంతి చెట్లు ప్రగతికి మెట్లని ప్రతిఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలన్నారు. కళాశాల ఎన్‌సిసి విద్యార్థులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాలొ ్గని మొక్కలు నాటారు. ఈకార ్యక్రమంలో వైస్ జే హేమంత్, డా.నాగన్న, శ్రీనివాసరెడ్డి, డా.ఫకృన్నీసా బేగం, డా.వింధ్యవాసినిదేవి, డా.కామల్లీ నాయక్ పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిది


- మంచాల సహకార సంఘం అధ్యక్షులు రామకృష్ణారెడ్డి

**మంత్రాలయం, నవంబరు06, ప్రభాతవార్త;** ప్రభుత్వం అందిస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు ఓ వరం లాంటిదని మంచాల సహకార సంఘం అధ్యక్షులు రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి ఆదేశాల మేరకు పెద్దకడబూరు జాలవాడి గ్రామానికి చెందిన ఎద్దులబాబు, రామలక్ష్మి కుమార్తె వైష్ణవి ఆపరేషన్ నిమిత్తం ప్రభుత్వం మంజూరు చేసిన రూ.2.5 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధితులకు అందజేశారు. బాధితులు ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నాయకులు వెంకన్న, భీమన్న, శాంతప్ప తదితరులు పాల్గొన్నారు.



## చెట్నహళ్లిలో కోటి సంతకాల సేకరణ

**మంత్రాలయం, నవంబరు06, ప్రభాతవార్త;** మండల పరిధిలోని చెట్నహళ్లి గ్రామంలో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు కోటి సంతకాల సేకరణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. వైసీపీ మండల అధ్యక్షులు భీంరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేట్‌పరం చేయాలనే ప్రయత్నానికి నిరసనగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో మెడికల్ కాలేజీల నిర్మాణాలు చేపట్టామన్నారు. అయితే ఇప్పుడు మాత్రం ప్రభుత్వం ఒక్క నిర్మాణం కూడా చేపట్టలేదన్నారు. మెడికల్ కాలేజీలను ప్రైవేట్‌పరం చేస్తే వైసీపీ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామన్నారు. సర్పంచ్ బెస్త ఆంజనేయులు, ఉప సర్పంచ్ వీరనాగప్ప, ఎంపీటీసీ రామాంజినేయులు, మాజీ సర్పంచులు అల్లింగప్ప, గంగుల వెంకటేష్, నాయకులు గంగుల మల్లికార్జున, గాదిలింగన్నగౌడ్, రవీంద్రగౌడ్, స్వామిగౌడ్, నాగేంద్ర, భీమ పాల్గొన్నారు.



## రైతులందరికి న్యాయం చేయాలి ఎంపీపీ



**చాగలమర్రి, నవంబరు 6, ప్రభాతవార్త:** మొంథా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులందరికి ప్రభుత్వం న్యాయం చేసి నష్టపరిహారం అందజేయాలని ఎంపీపీ వీరభద్రుడు కోరారు. గురువారం స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో ఎంపీపీ వీరభద్రుడు అధ్యక్షతన ఎంపీడీవో తాహీర్ ఉశేన్ అధ్వ ర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర ్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఇటీవల కురిసిన మొంథా తుఫాన్ వల్ల ఖరీఫ్‌లో సాగుచేసి దెబ్బతిన్న పంటలకు కేవలం ఖరీఫ్‌కు మాత్రమే ప్రభుత్వం నష్టపరిహారం ఇస్తామనడం సబబు కాదని, రబీలో కూడ పంటలు సాగుచేసి తుఫాన్ వల్ల నష్టపోయిన ప్రతిరైతుకు న్యాయం చేయాలన్నారు. సమావేశంలో అయా శాఖల అధికారులు సిబ్బంది వారి వారి శాఖల పురోగతిని చదివి వినిపించి మమ అనిపించారు. అలాగే డివనిపెంట సర్పంచ్ బాలీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తమ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 32 మంది విద్యార్థులున్నారని కేవలం ఒకే ఒక ఉపాధ్యాయుడు మాత్రమే బోదిస్తున్నారన్నారు. మరో ఉపాధ్యాయున్ని ఏర్పాటుచేయాలని సమావేశం దృష్టికి తెచ్చారు. మండల ఉపా ధ్యక్షులు ఆశీర్వదమ్మ, ముల్లా రఫీ, మాంసాభివృద్ధి డైరెక్టర్ వుశేన్‌రెడ్డి, తహశీల్దార్ విజయ్‌కుమార్, ఎంఈవో అనురాధ, ఇంచార్జి సీడిపివో ఉమా మహేశ్వరి, ఏవో రంగనేతాజి, వైద్యులు ఇమ్రాన్, ఏఈలు కొండారెడ్డి, జక్కయ్య, నవీన్, పశువైద్యాదికారి సాయిబాబా, దీపా, ఈవో తారకేశ్వరి, ఏపీవో ప్రతాప్, వివిధ శాఖల అధికారులు సిబ్బంది, ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అన్యాక్రాంతమైన యూనివర్శిటి భూముల పరిరక్షణకు చర్యలు తీసుకోండి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శరత్‌కుమార్



**కర్నూలు విద్య, నవంబరు 6, ప్రభాతవార్త:** రాయలసీమ యూనివర్శిటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార ్యదర్శి ఎస్ శరత్ కుమార్ కోరారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారా లోకేష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా శరత్‌కుమార్ మాట్లాడుతూ రాయలసీమ యూనివర్శిటి అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది అన్నారు. యూనివర్శిటికి సకాలంలో నిధులు అందక వెనకబాటుతనానికి గురైందనా ్నరు. యూనివర్శిటిలో బోధన బోధనేతర సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నాయని తాత్కాలికంగా అతిథి అధ్యాపకులతో బోధనలు కొనసాగిస్తున్నారన్నారు. యూనివర్శిటికి వచ్చిన రుసా నిధులను పక్కదోవ పట్టిస్తున్నారని అరోపించారు. అన్యాక్రాంతమైన యూనివరి ్శటి భూముల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని, యూనివర్శిటి అభివృద్ధికి రూ.200 కోట్ల నిధులు కేటాయించాలని, యూనివరి ్శటిలో జరిగిన అవినీతి అక్రమాలపై సమగ్ర విచారణ చేసి అవినీతికి పాల్పడినవారిపై చర్యలు తీసుకోవాలని, మూసివేసిన కోర్సులను పునఃప్రారంభించి నూతన కోర్సులు ప్రవేశపెట్టెందుకు చర్యలు తీసుకోవాలని నారా లోకేష్‌కు విన్నవించారు. ఈఅంశాలపై విద్యా శాఖమంత్రి నారా లోకేష్ సానుకూలంగా స ్పందించి సమస్యలను పరిష్కరిస్తామి హామి ఇచ్చినట్లు తెలిపారు. ఏఐఎస్ఎఫ్ యూనివర్శిటి నాయకులు అలీ పాల్గొన్నారు.

## విశ్వబ్రహ్మణ కుటుంబంపై దాడిచేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి



**ఆళ్లగడ్డ, నవంబరు 6, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గంలోని పెద్దవగుడూరు మండల పరిధిలోని చిన్నతంబలం గ్రామ విశ్వబ్రహ్మణ కుటుంబానికి చెందిన వీరేష్ ఆచారి, కవిత దంపతులపై అదే గ్రామానికి చెందిన బోయ నాగేష్, బోయ దస్త గిరమ్మ, బోయ గణేష్, తాయన్నలు దాడిచేయడం హేయమైన చర్య అని విశ్వరూపనగర్ రామాచారి విశ్వకర్మ అన్నారు. గురువారం ఆళ్లగడ్డ విశ్వరూపనగర్ రామాచారి విశ్వకర్మ తమ స్వగృహంలో మాట్లాడుతూ విశ్వబ్రహ్మణ కుటుంబానికి చెందిన వారిపై రాత్రిసమయంలో వారి ఇంటిపై మూకుమ్మడిగా దాడి చేయడం సిగ్గుచేటన్నారు. ఒక బీసీ సామాజిక వర్గానికి చెందిన వారు అదే బీసీ సామాజికవర్గానికి చెందిన వారిపై దాడిచేయడం బాధకరమన్నారు. ఏదైనా సమస్య ఉంటే మధ్యవర్తుల ద్వారా గాని పోలీసుల ద్వారా గాని పరిష్కారానికి ప్రయత్నించాలే తప్ప దాడిచేయడం దుర్మార్గం అన్నారు. దాడి చేసిన వారిపై కేసులు నమోదుచేసి చర్యలు తీసుకొని రిమాండ్‌కు పంపాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలి



**రుద్రవరం, నవంబరు 6,ప్రభాతవార్త:** విద్యార్థిని విద్యార్థులు తమ వ్యక్తిగత పరిశుభ్రతను తప్పనిసరిగా పాటించాలని మండల పరిధిలోని నర్సాపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి బాబు తెలిపారు. గురువారం నర్సాపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్రీయ బాలల స్వచ్ఛ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని చేతులను పరిశుభ్రంగా కడుక్కోవాలని, ఆహారాన్ని బాగ నమిలి మింగాలని అలా చేయడం వల్ల ఆరోగ్యంగా ఉండి రక్తహీనత ఉండదన్నారు. వర్షాకాలంలో వచ్చే జలుబు, దగ్గు, వాంతులు, జ్వరం, వీరేచనాలు వంటి వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు ఎత్తు బరువు హిమగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. రక్తహీనత వల్ల వచ్చే నష్టాల గురించి వివరించారు. ప్రధానోపాధ్యాయురాలు రామలక్ష్మీ, ఆరోగ్యకేంద్ర వైద్యసిబ్బంది సూపర్‌వైజర్ భూలక్ష్మీ, ఎంఎల్‌హెచ్‌పి నిరీక్షణ, హెల్త్ అసిస్టెంట్ బాష, ఆశా కార్యకర్త శ్రీదేవి పాల్గొన్నారు.

## మధ్యాహ్నభోజనాన్ని పరిశీలించిన మండల ప్రత్యేక అధికారి

**పాములపాడు, నవంబరు 6, ప్రభాతవార్త:** పాములపాడు ఏపీ మోడల్‌స్కూల్, కస్తూరి బాగాంధీ విద్యాలయం, ఎస్సీ బాలికల వసతి గృహ మధ్యాహ్నభోజన పథకాన్ని మండల ప్రత్యేక అధికారి ఎంఎన్‌వి రాజు, ఎంపీడిఓ చంద్రశేఖర్ పరిశీలించారు. భోజనాన్ని రుచిచుశారు. మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందు తుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. రికార్డులను విద్యార్థుల హాజరును, స్టాక్‌కు పరిశీలించారు. విద్యార్థులకు మెను ప్రకారం రుచికరమైన భోజనాన్ని అందించాలని సూచనలు చేశారు.



## గోవర్ధనగిరిలో గ్యాస్‌లీకై పేలిన సిలిండర్

- రూ.10తులాల బంగారు,20తులాల వెండి ఆభరణాలు,రూ.97వేల నగదు,విలువైన పత్రాలు కాలిపోయాయి. - ఫ్రిజ్,టివి,ఇంటి వాకిళ్లు ధ్వంసం అయ్యాయి..

**వెల్దుర్తి, నవంబర్ 6, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా,వెల్దుర్తి మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో జి.రామాంజ నేయులుకు చెందిన ఇంట్లో గురువారం ఉదయం 10గంటల ప్రాంతంలో ప్రమాద వశాత్తు వంటగది గ్యాస్ లీకై సిలిండర్ పేలి మంటలు చెలరేగాయి. సమాచారం తెలుసు కున్న డోన్ ఫైర్‌స్టేషన్ సిబ్బంది ఆ గ్రామా నికి చేరుకొని ప్రమాద ఘటన జరిగిన ఇంట్లో మంటలను ఆర్పారు.అప్పటికే ఇంట్లోని వస్తువులు, వెండి, బంగారు ఆభరణాలు, విలువైన పత్రాలు, నగదు, నిత్యావసరవస్తువులు, బీరువా ధ్వంసం అయి దుస్తులు కాలిపోయాయి.ఫ్రిజ్,టివి,ఇంటి వాకిళ్లు ధ్వంసం అయిన సంఘటన చోటు చేసుకుంది. బాధితుడు రామాంజనేయులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.తను తన తల్లి మద్దమ్మ,భార్య లక్ష్మీ పార్వతి, ఇద్దరు పిల్లలతో జీవనం సాగిస్తున్నాడు.అయితే మామిడిపండ్ల వ్యాపారం నిమిత్తం రామాంజ నేయులు తెలంగాణకు వెళ్లాడు.చిన్నారులకు బడికి వెళ్లమని చెప్పి వారికి టిఫిన్ పెట్టి అత్త,కోడళ్లు పొలానికి బయలుదేరారు.పిల్లలు టిఫిన్ తిని ఇంటికి తాళం వేసి గ్రామంలోని బడికి వెళ్లారు.వీరి ఇంటి నుంచి భారీ శబ్దంతో పేలుడు సంభవించగా చుట్టుప్రక్కల వారు గమనించి విషయం పొలానికి వెళ్లిన అత్తకోడళ్లకు సమాచారం ఇచ్చారు.వారు పొలం నుంచి వచ్చి చూడగా ఇంట్లో 10తులాల బంగారు,20తులాల వెండి ఆభరణాలు,రూ.97వేల నగదు,విలువైన పత్రాలు మంటల్లో కాలిపోయాయి. ఫ్రిజ్, టివి, ఇంటి వాకిళ్లు ఇనుప గ్రిల్,ఇంటి పైకప్పు బీటల వారాయి. పలువస్తువులు బీరువా ధ్వంసం అయ్యాయి.దాదాపు వీరికి రూ.25లక్షల రుపాయల ఆస్తినష్టం సంభవించింది. ప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో ప్రాణపాయం తప్పింది.



## ఆళ్లగడ్డ నుండి ఆలమూరుకు విద్యార్థి బస్సు నడపాలి

**ఆళ్లగడ్డ, నవంబరు 6, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ నుండి ఆలమూరుకు విద్యార్థి బస్సు నడపాలని ఎస్ఎఫ్ఐ నాయకులు ఆర్టీసీ డిఎంను కోరారు. గురువారం ఆళ్లగడ్డ డిపో మేనేజర్‌కు ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థులు విద్యార్థి బస్సుకోసం వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ ఆళ్లగడ్డలోని పలు విద్యాసంస్థల్లో చదువుకుంటున్న హైస్కూల్ విద్యార్థులు ప్రతిరోజు ఆలమూరు గ్రామం నుండి ఆళ్లగడ్డ లోపల స్కూల్‌కు వచ్చి పోవుటకు ఆర్టీసీ బస్సు లేకపోవడం వల్ల విద్యార్థులు చాల ఇబ్బందులు పడుతున్నారు. అందుకోసం ఆళ్లగడ్డ ఆర్టీసీ డిపో మేనేజర్ విద్యార్థుల ఇబ ందులను దృష్టిలో వుంచుకొని ప్రతిరోజు ప్రతిరోజు ఆళ్లగడ్డ నుండి ఆలమూరుకు విద్యార్థి బస్సును నడపాలని వారు కోరారు. స్పందించిన డిపో మేనేజరు రేపటి నుండి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో విద్యార్థి బస్సు నడుపుతామని హామి ఇచ్చారు. ఎస్ఎఫ్ఐ సంఘం నాయకులు లతీఫ్, అరీషద్, సమీర్, విఘ్నేష్, విద్యార్థులు మధు, మోహన్, అసిఫ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి - విమలక్క

**: ఆపరేషన్ కగారు నిలిపివేయాలని డిమాండ్ ..**

**: కామ్రేడ్ నీలం రామచంద్రయ్య, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ పాటల సీడీ ఆవిష్కరణలో వ్యాఖ్యలు**



**కర్నూలు, నవంబర్ 6, ప్రభాతవార్త :**
మావోయిస్టులతో ప్రభుత్వం శాంతి చర్చలు జరపాలని విమలక్క కోరారు. కామ్రేడ్ నీలం రామచంద్రయ్య, కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ ప్రసాద్‌ల పాటల సీడీ ఆవిష్కరణ కార్యక్రమంలో విమలక్క మాట్లాడుతూ, ప్రభుత్వాలు ఆపరేషన్‌కగారు" పేరుతో ఆదివాసులపై, మావోయిస్టులపై సైనిక చర్యలను నిలిపివేసి తక్షణం శాంతి చర్చలు ప్రారంభించాలని కోరారు. కర్నూలు నగరంలోని ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) కార్యాలయంలో ఉదయం 10 గంటలకు జరిగిన కార్యక్రమంలో అరుణోదయ సాంస్క ృతిక సమాఖ్య తెలుగు రాష్ట్రాల గౌరవ అధ్యక్షురాలు విమలక్క, డి టి ఎఫ్ నాయకులు రత్నం యేసోబ్, కే ఎన్ పి ఎస్ నాయకులు సుబ్బారాయుడు, విప్లవ కళాకారుల నాయకులు పోతన, మరియు పలు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఏఐఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు కరీం భాష అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన విమలక్క, భూమి కోసం, భుక్తి కోసం పోరాడి ప్రాణాలు అర్పించిన అమరులకు విప్లవ జోహార్లు అర్పించారు. నవంబర్ నెల అంతా అమరులను స్మరించుకుంటూ ఊరూరా సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విప్లవోద్యమంలో ఏర్పడిన విభేదాలు పాలక వర్గాలకు లాభదాయకమై ప్రజా ఉద్యమాలను బలహీనపరిచాయని ఆమె పేర్కొన్నారు. అందువల్ల అన్ని విప్లవ శక్తులు ఐక్యమై పోరాడవలసిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. దేశంలోని అపార ఖనిజ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పగించడానికే ఆపరేషన్ కగారు" అమలు చేస్తున్నారని విమర్శించారు. పారా మిలిటరీ బలగాలతో అడవులను ముట్టడించి ఆదివాసులపై దాడులు జరుగుతున్నాయని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుంకన్న, ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సుజ్ఞానమ్మ, అరుణోదయ సాంస్క ృతిక సమైక్య అధ్యక్షులు ఖదీర్ అయ్యా, మల్సూర్, రాకేష్, అరుంధతి, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# భక్త కనకదాసు జయంతిని.. ఘనంగా జరుపుకోండి

**– టిడిపి నేతల విజ్ఞప్తి పాలకుర్తి తిక్కారెడ్డి**

**కర్నూలు, హాస్పిటల్ నవంబర్ 6 ప్రభాతవార్త**

ఈనెల 8వతేదీన కీ.శే. భక్త కనకదాసు జయంతిని ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించవలసినదిగా టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. జిల్లా టిడిపి కార్యాలయంలో మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ భక్త కనకదాసు సమానత్వం, భక్తి మార్గానికి నాంది పలికారని, ఆయన విగ్రహాలను ప్రతిష్ఠించేం దుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. తుంగభద్రపై బ్రిడ్జి కమ్ భ్యారేజీలను ఆపాలి - టిడిపి నేతలు కె.సి. ఆయకట్టుకు అన్యాయం చేయొద్దని కర్ణాటకకు విజ్ఞప్తి కర్ణాటక ప్రభుత్వం తుంగభద్రపై నిర్మించతలపెట్టిన చిక్కమందోలి, చిలకలపర్వి బ్రిడ్జి కమ్ భ్యారేజీలను వెంటనే



నిలిపివేయాలని టిడిపి జిల్లా అధ్యక్షుడు పి. తిక్కారెడ్డి, ఎంపీ బస్తిపాటి నాగరాజు డిమాండ్ చేశారు. ఈ నిర్మాణాలతో కర్ణాటక 3 టీఎంసీల వరకు నీటిని లిఫ్ట్ చేసుకునే ప్రమాదముందని, దీంతో కర్నూలు జిల్లాకు సాగు, త్రాగునీటి సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లి కర్ణాటక చర్యలను అడ్డుకునే ప్రయత్నం చేస్తామని నేతలు వెల్లడించారు.

## సిఎం రిలీఫ్‌ఫండ్ బాధితులకు వరం

**– ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ**



**ఆళ్లగడ్డ, నవంబరు 6, ప్రభాతవార్త:**
సిఎం రిలీఫ్‌ఫండ్ బాధితులకు వరమని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంజూరు చేసిన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం తమ కార్యాలయంలో ఎమ్మెల్యే అఖీల ప్రియ బాధితులకు పంపిణి చేశారు. ఆళ్లగడ్డ తాలూక పరిధిలో 79 మంది బాధిత కుటుంబాలకు రూ.54,14,611ల చెక్కులను తీసుకున్న బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే భూమా అఖీలప్రియ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులకు కృతజ్ఞతలు తెలిపారు.

## గూడూరు ఎస్సైగా హనుమంతరెడ్డి

**గూడూరు,నవంబర్ 6, ప్రభాతవార్త :**



గూడూరు ఎస్సైగా హనుమంతరెడ్డి గురువారం పదవీబాధ్యతలు స్వీకరించారు. ఇది వరకు ఇక్కడ పనిచేసిన ఎస్సై చిరంజీవి కర్నూలు విఆర్‌కు వెళ్లారు. ప్రస్తుతం గూడూరు ఎస్సైగా వచ్చిన హనుమంతరెడ్డి కోసిగి నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా స్థానిక విలేఖరులతో ఆయన మాట్లాడారు. గూడూరులో శాంతి భద్రతపై తాను ప్రత్యేక శ్రద్ధచూపుతానన్నారు. అంతే గాక మండలంలో పూర్తి స్థాయి అసాంఘిక కార్యక్రమాలను రూపుమాపుతానన్నారు. గ్రామంలో ప్రజలకు ప్రశాంత వాతార్ణానికి భంగం కలిగించినా ధౌర్జన్యాలు,బెదిరింపులకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతానన్నారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతానని, ప్రధాన రహదారుల్లో ఎక్కడపడితే అక్కడ వాహనాలు ఆపితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## ప్రతి ఇంటికి సురక్షిత నీటిని అంధించడమే.. ప్రభుత్వ లక్ష్యం

**– ఎమ్మెల్యే బుడ్డా**



**వెలుగోడు,నవంబరు 6,ప్రభాతవార్త:**
వెలుగోడు పట్టణంలో ప్రతి ఇంటికి సురక్షిత మంచినీటిని అంధించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం వెలుగోడులో పట్టణ పశు వైద్య ప్రాంగణంలో రూ.7 కోట్లతో జల్ జీవన్ మిషన్ నిధులతో ఏర్పాటు చేయదలచిన వాటర్ ట్యాంక్, పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన, భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు నిర్ణిత గడువులోగా పూర్తి చేసి పట్టణంలో ప్రతి ఇంటికి త్రాగు నీటి కుళాయి కనెక్షన్ అంధిస్తామని వెల్లడించారు. అదే విధంగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో 100 శాతతం సీసీ రోడ్ల నిర్మాణం, త్రాగునీటి కనెక్షన్లు అంధిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం సమన్వయకర్త అన్నారపు శశిరెడ్డి, మండల అధ్యక్షుడు అబ్దుల్‌కలాం, ఆత్మకూరు మార్కెట్‌యార్డు చైర్మన్ వంగాలకృష్ణారెడ్డి, వెలుగోడు సింగిల్ విండో చైర్మన్ మండ్ల శంకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మోమిన్ రసూల్, పట్టణ కార్యదర్శి శీలం వీరభద్రుడు, సీనియర్ నాయకులుడాక్టర్..జాకీర్ హుస్సేన్, రఘుస్వామిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, ఖలీల్ ఖాన్, జనసేన నాయకులు శాలుభాష, ఆసారు వజీర్, సూర్యనారాయణరెడ్డి, మంతల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యాంటీ ఈవ్ టీజింగ్ బీట్‌లను తనిఖీ

**కర్నూలు నవంబర్ 06 ప్రభాతవార్త ప్రతినిధి**

జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు ఈవ్ టీజింగ్, ఆకతాయి పనులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరిస్తున్నారు.జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు, విద్యా సంస్థల వద్ద యాంటీ ఈవ్ టీజింగ్ బీట్ లను పోలీసులు తనిఖీ చేస్తున్నారు.ఆకతాయిల వల్ల ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే స్థానిక పోలీసుల దృష్టికి తీసుకురావాలని లేదా డయల్ 112 గాని లేదా డయల్ 100 గాని సమాచారం అందించాలని విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన చేస్తున్నారు. జిల్లాలోని వివిధ పోలీసుస్టేషన్ల పరిధులలోని పాఠశాలలు, కళాశాలలు, విద్యాసంస్థల వద్ద ఈవ్ టీజింగ్ పాల్పడే వారి పై నిఘా ఉంచి ఈవ్ టీజింగ్ బీట్స్ పోలీసులు కౌన్సిలింగ్ చేస్తున్నారు.



# ప్రయాణం 10 కిలోమీటర్లే కానీ.. వేలలో గుంతలు..!

**– ప్రయాణం మూరెడు గుంతలు బారెడు**

**– పట్టించుకోని ప్రజా ప్రతినిధులు, అధికారులు**

**ఆలూరు,నవంబరు 5,ప్రభాతవార్త:**



నియోజకవర్గం కేంద్రం ఆలూరు నుండి పెద్దహోతూరు వయా ఆస్పరికి వెళ్ళే రహదారి పరిస్థితి ఇలావుంది. ఇది 10 కిలోమీటర్ల కంటె మించిలేదు అయితే వేలలో గుంతలు దాటుకొని ఆస్పరి చేరుకొని కర్నూలుకు ప్రయాణం చేస్తుంటారు. ఆలూరు నుండి పెద్దహోతూరు మధ్య గుంతలలో వాహనాలు జెంప్ చేయడం అటుఇటు భయంకరంగా ఊగుతు ప్రమాదాలకు నిలయంగా ఈ రహదారి తయారు అయింది. రాత్రుల యందు ఈరహదారిలో వెళ్ళాలంటే ద్విచక్రవాహనాల దారులు హడలి పోతున్నారు. ఎంతో మంది కిందపడి గాయాలపాలయ్యారు. ఈ రహదారిలో ఏపి వామానాలుతో పాటు నిత్యం కర్ణాటక నుండి పెద్ద పెద్ద వాహనాలు, బస్సులు తిరగడం అంతేకాక ఈ రహదారిలోనే విండో పవర్‌తో పాటు సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడంతో ఈ రహదారి గుంతలకు నిలయంగా మారింది. ఈ గుంతల నుండి వచ్చే దుమ్ము దూలితో పొలాలపైకి చేరి పంటలను దెబ్బతీస్తున్నాయని, మనుషుల ప్రాణాలకు కూడా ఇబ్బంది కరంగా ఉందని రైతులు వాపోతున్నారు. ఇదే రహదారిలో ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు ప్రయాణిస్తున్న రహదారి గురించి ఆలోచించ పోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కావున ఇప్పటికైన పాలకులు, ఉన్నతాధికారులు స్పందించి రహదారి మరమ్మత్తులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

# విద్యార్ధులు, ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి : జిల్లా ఎస్పీ

**కర్నూలు నవంబర్ 06 ప్రభాతవార్త ప్రతినిధి:**



జిల్లా ఎస్పీ ఆదేశాలతో కళాశాల, స్కూల్ యాజమాన్యాలకు నోటిసులు జారీ చేసిన కర్నూలు పోలీసులు. ఆటోలు, కళాశాల, స్కూల్ బస్సులలో విద్యార్ధులను, ప్రజలను పరిమితికి మించి ఎక్కించుకుని ప్రయాణించకూడదు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కౌన్సిలింగ్ చేసిన పోలీసులు. ఆటోలు, స్కూల్, కళాశాల బస్సులు విద్యార్ధులు, ప్రజలను ఎక్కించుకుని పరిమితికి మించి ఓవర్‌లోడ్‌తో ప్రయాణించడం చాలా ప్రమాదకరమని ఇది ప్రమాదాలకు దారితీస్తుందని , విద్యార్థులు , ప్రజల భద్రతకు ముప్పు కలిగిస్తుందని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ గురువారం తెలిపారు. జిల్లా ఎస్పీ గారి ఆదేశాలతో పోలీసు అధికారులు ఆయా కళాశాలలు, స్కూల్ యాజమాన్యాలకు పోలీసుల నిబంధనలు, సూచనలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని నోటీసులు జారీ చేశారు. ఆటో డ్రైవర్లకు రహదారి భద్రత నిబంధనల పై పోలీసులు కౌన్సిలింగ్ చేశారు. ఆటోలు, స్కూల్, కళాశాల బస్సులలో నిర్దేశిత సంఖ్య కంటే ఎక్కువ మంది ప్రయాణిస్తే, ప్రమాదం జరిగినప్పుడు నష్టం ఎక్కువవుతుందని సూచించారు. ఆయా పోలీసుస్టేషన్ల పరిధులలో ఆటో డ్రైవర్ల కు ట్రాఫిక్ రూల్స్ పై పోలీసులు పలు సూచనలు చేశారు. స్కూల్ , కళాశాల బస్సులు, ఆటోలు ఓవర్ స్పీడ్ తో వెళ్ళకూడదన్నారు. ముఖ్యంగా విద్యార్ధులను ఎక్కించుకుని రాంగ్ రూట్ లలో ప్రయాణించ కూడదన్నారు. ఓవర్ టేక్ చేయకూడదన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్‌ఫోన్ వాడకాన్ని నివారించాలన్నారు. ఆటోలను రోడ్ల వెంట ఎక్కడపడితే అక్కడ నిలపడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందని, ఆటోలలో అధిక సంఖ్యలో ప్రయాణికులను ఎక్కించుకోవద్దన్నారు. విద్యార్ధులను , ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

# పుట్టిన బిడ్డను.. హాస్పటల్‌లో వదిలి పెట్టిన మహిళా

**– సిసి పుటేజ్ ఆధారంగా తల్లిని గుర్తించిన పోలీసులు**

**– శిశును నంద్యాల శిశు గృహానికి తరలింపు**

**నందికొట్కూరు,నవంబరు 6,ప్రభాతవార్త:**




పట్టణంలోని ఓ పేద మహిళ గురువారం ఆడబిడ్డ కు జన్మనిచ్చింది. అయితే శిశువును కన్న మమకారంతో ఎక్కడ పడితే అక్కడ వదిలి పెట్టలేక ఏకంగా ప్రభుత్వ వైద్యశాలలో ఓ బెంచిపై వదిలి పెట్టి వెళ్ళి పోయింది. కొంత సేపటికి శిశువు ఏడుపును గమనించిన వైద్యశాలకు వచ్చిన వారు ఆస్పత్రి సిబ్బందికి సమాచారం ఇచ్చారు. స్టాఫ్‌నర్స్ శిశువును ఐసియు వార్డులోకి చేర్చి డాక్టర్‌తో చర్చించి చికిత్సలు అంధించి ఐసిడిఎస్ అధికారులకు సమాచారం అంధించారు. బిడ్డను వదిలి పెట్టిపోయిన తల్లి కోసం చుట్టుప్రక్కల వారిని విచారించారు. అనంతరం సిసి కెమరా ఫుటేజ్ పరిశీలించగా ఓ మహిళా తన బిడ్డను తీసుకొని హాస్పటల్ లోపలికి రావడం గుర్తించారు. దీంతో పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు సిసి పుటేజ్ ఆధారంగా ఆ మహిళా పట్టణంలోనే వ్యక్తిగా గుర్తించి ఆమెను హాస్పటల్‌కు తీసుకొని వచ్చి విచారించగా ఆమె నుండి ఎలాంటి సమాచారం రాక పోవడమే కాక ఆమె ఆరోగ్య పరిస్థితి సరిగా లేకపోవడంతో చికిత్సలు నిర్వహిస్తున్నారు. వైద్యులు శిశువును ఐసిడిఎస్ అధికారులకు అప్పగించారు. సిడిపిఓ మంగవళ్ళీ, సూపర్‌వైజర్లు ఆశీర్వాదమ్మ, అనురాధ శిశువును నంద్యాల శిశు గృహానికి తరలించారు.

# మూగజీవాలకు గ్రాసంగా.. ఉల్లి పంట..!

**– రైతుల పంట మూగజీవాలకు మేతగా**

**– కౌలు రైతు పెద్ద సుంకన్న కు రూ.3లక్షల నష్టం**

**గోనెగండ్ల,నవంబరు,6,ప్రభాతవార్త :**



ఉల్లి పంటకు గిట్టు బాటు ధర లభించక పోవడంతో ఉల్లి రైతులు పండించిన పంటకు గ్రాసంగా మూగజీవాలకు వదులుతున్నారు.మరి కొందరు ఉల్లి పంటను పొలంలోనే వదిలివేస్తున్నారు.గోనెగండ్లకు చెందిన పెద్ద సుంకన్న అనే రైతు మూడు ఎకరాలు కౌలుకు తీసుకొని ఉల్లి పంటను సాగు చేశాడు.అయితే పంటకు గిట్టుబాటు ధర లేక పోవడంతో గురువారం మూగజీవాలకు గ్రాసంగా వదిలారు.తాను మూడు ఎకరాలు కౌలుకు తీసుకొని రూ.3లక్షలు పెట్టు బడి పెట్టినట్లు రైతు పెద్ద సుంకన్న తెలిపారు.క్వింటం ఉల్లి ధర రూ.600 నుంచి రూ.890లోపు ఉండటంతో చేసేది లేక గ్రాసంగా వదిలివేశారు.మండల కేంద్రమైన గోనెగండ్లకు చెందిన 10 మంది ఉల్లి రైతులు దాదాపు 20 ఎకరాల్లో సాగు చేసిన ఉల్లి పంటను మూగజీవాలకు గ్రాసంగా వదిలివేశారు.ఒక్కొక్క ఎకరంకు రూ.70 నుంచి రూ.90వేల వరకు పెట్టుబడి పెట్టారు.అయితే తీర పంటచేతికి అందిన సమయానికి క్వింటం ధర రూ.600 నుంచి రూ.890లోపు పలుకుతుండటంతో పంటను కోసిన కూలీలు కూడా గిట్టుబాటు కాదని తలచి మార్కెట్ తీసుకువెళితే రవాణా ఖర్చులు కూడా చేతి నుంచే పడతాయని రైతు భయపడి ఇక చేసేది లేక తాము పండించిన ఉల్లిని మూగజీవాలకు గ్రాసంగా వదిలారు.ఉల్లి రైతుల కష్టాలు అన్ని ఇన్ని కావు.మండలంలో దాదాపు ఇప్పటికి 200 ఎకరాలలో సాగు చేసిన ఉల్లిని మూగజీవాలకు మేతగా వదలడం,ట్రాక్టర్‌తో పంటను దున్నివేయడం జరిగిందని రైతులు తెలుపుతున్నారు.మరికొన్ని పొలాల్లో గ్రామస్థులు ఉచితంగా ఉల్లిని కోసుకొని తీసుకువెలుతున్నారు.



## విద్యుత్ షాక్‌కు గురై బాలుడు మృతి

**– సిద్ధాపురం గ్రామంలో ఘటన...**

**– గ్రామంలో పండగ పూట అలుముకున్న విషాధచాయలు**

**హాలహర్వి, నవంబరు06, ప్రభాతవార్త;**



మండల పరిధిలోని సిద్ధాపురం గ్రామంలో గురువారం సోమశేఖర్(12) అనే బాలుడు విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందాడు. వివరాల్లోకి వెళితే... సిద్ధాపురం గ్రామంలో భీమేష్, శాంతమ్మ దంపతుల కుమారుడు సోమశేఖర్ ఇంట్లో ఉన్న బోరు నీటి కోసం పంపింగ్ మోటార్‌ను స్విచ్ ఆన్ చేసే క్రమంలో విద్యుత్ ప్రమాదానికి గురయ్యాడు. విద్యుత్‌షాక్‌కు గురై కుప్పకూలాడు. గమనించిన తల్లిదండ్రులు బాలుడిని ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. ఉన్న ఒక్కగానొక్క కుఆరుడు విద్యుత్‌షాక్‌కు గురై మృతిచెందడంతో తల్లిదండ్రులు బోరుమని విలపించారు. సోమశేఖర్ మృతితో పండగ పూట గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి.

## కర్నూలు జి.జి.హెచ్‌లో నూతన సప్తవర్ణ దుప్పట్ల పంపిణీ



**కర్నూలు హాస్పిటల్ నవంబర్ 6 ప్రభాతవార్త :**
కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధన్వంతరి కాన్ఫరెన్స్ హాల్‌లో లియోటెక్ ప్రాసెసర్ ఆధ్వర్యంలో నూతన స్వచ్ఛ సప్తవర్ణ దుప్పట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఆసుపత్రి అదనపు డి.ఎం.ఇ సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, "2017 మే 24 నుంచి ప్రతి 60 ఉతుకుల తరువాత కొత్త దుప్పట్లు మారుస్తున్నాం. ఈరోజు నుండి కొత్త సప్తవర్ణ దుప్పట్లు ఉపయోగంలోకి వస్తున్నాయి. ఇది రోగుల పరిశుభ్రమైన వాతావరణానికి దోహదం చేస్తుంది," అన్నారు. నర్సింగ్ సూపరింటెండెంట్‌కి ప్రతిరోజూ విభాగాలవారీగా కలర్ ఐడెంటిఫికేషన్ ద్వారా దుప్పట్ల మార్పు పర్యవేక్షణకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సి.ఎస్.ఆర్.ఎం.ఓ డా. పద్మజ, ఆర్.ఎం.ఓ డా. వెంకటరమణ, అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, నర్సింగ్ సూపరింటెండెంట్ సావిత్రిబాయి, లియోటెక్ మేనేజర్ ప్రసాద్ రావు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలుడు తల్లి చెంతకు..

**– గంటల వ్యవధిలోనే బాలుడిని వెతికి తల్లికి అప్పగించిన ఎస్ఐ శివాంజిల్**




**మంత్రాలయం, నవంబరు06, ప్రభాతవార్త;**
మంత్రాలయంలోని రాఘవేంద్రస్వామి ఆలయం గోపురం వద్ద బెంగళూరుకు చెందిన మాన్విక్ అనే నాలుగేళ్ల బాలుడు తప్పిపోయాడు. తల్లి రేఖ ఫిర్యాదు మేరకు పోలీస్ కానిస్టేబుల్ రామకృష్ణ పిల్లాడి కోసం సెర్చ్ చేయగా మార్వాడీ షాపు వద్ద పిల్లవాడు ఏడుస్తుండగా, పోలీస్‌స్టేషన్‌కు తీసుకురావడం జరిగిందని ఎస్ఐ శివాంజిల్ తెలిపారు. విచారించి సదరు బాలుడిని తల్లికి అప్పగించినట్లు చెప్పారు. పిల్లవాడిని వెతికి అప్పగించినందుకు పోలీసులు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. రాఘవేంద్రస్వామి దర్శనార్థం వచ్చే భక్తులు పిల్లలను చేయి పట్టుకుని వెంటే ఉండేలా చూసుకోవాలని ఎస్ఐ సూచించారు.

## సద్దుమణిగిన..మెడికల్ కాలేజ్ ఎదురుగా ఉన్న షాప్ వివాదం

**: అధికారుల జోక్యంతో స్వచ్ఛందంగా ఖాళీ చేస్తున్న యజమానులు**

**కర్నూలు హాస్పిటల్ నవంబర్ ప్రభాతవార్త :**
కర్నూల్ మెడికల్ కాలేజ్ ఎదుట ఉన్న షాప్‌ల తొలగింపుపై గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న వివాదం అధికారుల జోక్యంతో సద్దుమణిగింది. షాప్ యజమానులు కోర్టును ఆశ్రయించినప్పటికీ, కోర్టు తీర్పు వారికి అనుకూలంగా రాకపోవడంతో అధికారులు నోటీసులు జారీ చేశారు. అనంతరం, షాప్ యజమానులు స్వచ్ఛందంగా దుకాణాలను ఖాళీ చేయడం ప్రారంభించారు. వారికి ప్రత్యామ్నాయంగా సిక్యాంపు సెంటర్‌లో కొత్త షాపులు కేటాయించడంతో పాటు నష్టపరిహారం కూడా అందించబడింది.

